RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 72 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, సెప్టెంబర్, 4, 2025 | పేజిలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 72 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, September, 4, 2025 | PAGES : 8 RS : 4 /- |




ఘోష్ కమిషన్ నివేదికపై

## స్టేకి నిరాకరించిన..

# హైకోర్టు

**హైదరాబాద్, సెప్టెంబర్, 3,,తెలంగాణ దిశ :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే అంశంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను సస్పెండ్‌చేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏ ఎస్ అధికారి ఎస్కే జోషి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచా రణ జరిపింది. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరిం చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శైలేంద్రకుమార్ జోషి నీటిపారుదల శాఖలో ముఖ్యకార్య దర్శిగా పనిచేశారు. తన పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా.. ఘోష్ కమిషన్ రిపోర్టు మీకెలా వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు. కాగా పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది.



## బీఆర్ఎస్ కాలగర్భంలో..

# కలిసిపోతున్న పార్టీ...

- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు
- మూసాపేట కార్నింగ్కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్, 3,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, విపరీతమైన అవినీతి సొమ్ము వచ్చాక పంపకాల్లో ఒకరినొకరు సహించుకోలేక పోతున్నారని, మీ పంచాయితీలోకి మమ్మల్ని లా గొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరీశ్ రావు , సంతోష్ రావు వెనుక రేవంత్ రెడ్డి ఉన్నాడని కవిత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తానెందుకు ఉంటాను? తనకు అంత సమయంలేదన్నారు. మీరు చేసిన పాపం ఊరికే పోదని అనుభవించక తప్పదన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణా జలాలు పక్క నుంచే వెళ్తున్నా తాగు, సాగునీటి కోసం జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కొంత నిధుల కొరత ఉందని అన్నారు. అయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఏది వచ్చినా మొదటి ముద్ద పాలమూరు జిల్లాకేనని సీఎం చెప్పారు. జిల్లాల్లో విద్య కోసం అవసరమైన వసతులు కల్పించేందుకు నిధులు అందించడంలో మనకు దరిద్రం లేదన్నారు. ఇటీవల పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.



# కాంగ్రెస్ పార్టీది.. దండుపాళ్యం బ్యాచ్

### ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు - కాంగ్రెస్‌పై మరోమారు కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, సెప్టెంబర్, 3,,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకు పోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు–300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తదితప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసుల కు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపండం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ



రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు– అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 ల క్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లోస్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకుసిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు..ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం,పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదేకాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు.కాళేశ్వరం, ఫార్ములా రేస్,మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ–ఆర్ నిప్పులు చెరిగారు.

## గీత దాటితే..

# బహిష్కరణ తప్పదు..?

- క్రమశిక్షణ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు తగ్గని బిఆర్ఎస్
- కన్న బిడ్డకే మినహాయింపు ఇవ్వని కెసిఆర్!



**హైదరాబాద్, సెప్టెంబర్, 3,,తెలంగాణ దిశ :** "పార్టీ గీత దాటితే బ హిష్కరణ తప్పదు." ఇదే గత రెండు దశాబ్దా లుగా బీఆర్ఎస్ అనుసరించిన నిబంధన ఈ పార్టీ, బీఆర్ఎస్ గా మారకముందే టీఆర్ఎస్గా ఉన్నప్పటి నుంచే ఖ్రమశిక్షణ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు తగ్గలేదు. గతంలో గాదె ఇన్నయ్య నేరుగా బహిష్కరణ, విజయశాంతి పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు వెంటనే వేటు. అలె నరేంద్ర హైకమాండ్ ఆదేశం వెంటనే ఎక్స్పెల్. భూపతి రెడ్డి బహిష్కరణ.

2021లో ఈటల రాజేందర్ నేరుగా వేటు. ఈ ఉదాహరణలన్నీ ఒకే సందేశం ఇస్తాయి "క్రమశిక్షణ అంటే క్రమశిక్షణే.

ఎవరికీ మినహాయింపు లేదు." కానీ ఈసారి మాత్రం ఆ నియమంలో మినహాయింపు కనిపిస్తోంది. ఎందుకంటే పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో నేరుగా బహిష్కరణ కాకుండా సస్పెన్షన్. ఇదే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

# హరీష్ రావు బబుల్ షూటర్

- సమస్యను సృష్టించి సాల్వ్ చేసానని చెప్తాడు
- మీడియా సమావేశంలో కవిత విమర్శలు..!



**హైదరాబాద్,సెప్టెంబర్, 3,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆపార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆమె మీడియా ప్రతినిధుల సమావే శం నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో సంచలన కామెంట్లు చేశారు. హరీష్ రావు, సంతోష్ రావులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగు తోందని అన్నారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమా నులతో మాట్లాడాకేభవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచిం చాలని కవిత కోరారు. అయినా తనకు ప్రజలు న్నారని, వాళ్ల దగ్గరికే వెళ్తానని చెప్పారు.సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నా రంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీ–ఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు, సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తు న్నారని విమర్శించారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి ముసలం..!?

## సిద్ధరామయ్య, డీకే వర్గీయుల మాటల యుద్ధం..!

**బెంగూళూరు:** కర్ణాటక కాంగ్రెస్ లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్,సిద్ధరామ య్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకు న్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమా ర్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకు ంది.



# క్రీడలతోనే ఆరోగ్యం : మంత్రి దామోదర్ రాజనర్సింహ

## - కాప్రాలో ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ బాడ్మింటన్ అకాడమీ ప్రారంభం






**కాప్రా, సెప్టెంబర్ 03, (తెలంగాణ దిశ)** :క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం లభిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ కందిగూడలో "ఫైర్ ర్యాలీ" బ్యాడ్మింటన్ అకాడమీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. తొలుత బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ మాధవి, పీవీఎస్ఎస్ఎన్. మూర్తిలతో కలిసి జ్యోతి ప్రచురణ గావించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఫైర్ ర్యాలీ బాడ్మింటన్ అకాడమీని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మానవ జీవితంలో క్రీడలు లేకపోతే అనేక రకాల వ్యాధులు వస్తాయని, నిరంతరం వయసుతో సంబంధం లేకుండా ప్రజలు, యువతీ యువకులు, విద్యార్థులు, అందరూ రోజూ ఒక గంట సేపు ఏదో ఒక ఫిజికల్ ఆక్టివిటీలో ఉండాలని సూచించారు. తమ తమ ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవాలని కోరారు. ఫైర్ ర్యాలీ బాడ్మింటన్ అకాడమీ బాగా పాపులర్ కావాలని, చాలా మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి బ్యాడ్మింటన్ నేర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కాసేపు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో మంత్రి దామోదర రాజనర్సింహ షటిల్ రాకెట్ చేత బట్టి బ్యాడ్మింటన్ ఆడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమణి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పిస్తాం.. మంచిగా చదువుకోండి

## - జిల్లా కలెక్టర్ మను చౌదరి





**కీసర, సెప్టెంబర్ 03, (తెలంగాణ దిశ)** :మీకు కావలసిన ఆట వస్తువులు బుక్స్ మౌలిక వసతులు అన్ని కల్పిస్తామని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులతో అన్నారు. బుధవారం కీసర మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాలురను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు ఏమేమి కావాలని అడగగా విద్యార్థులు స్పందిస్తూ తాగునీరు సరిపడే అన్ని వాడుకునే నీరు లైబ్రరీలో బుక్స్ స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ సరిపడా బిట్స్ కావాలని విద్యార్థులు కోరగా కలెక్టర్ స్పందిస్తూ అన్ని ఇస్తామని విద్యార్థులకు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్లో మొత్తము ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, పాత భవనంలో వర్షం నీరు రావడం గోడలు నమ్మగా ఉండడము పరిశీలించిన కలెక్టర్ అదనపు గదుల కోసం ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ కు సూచించారు. కిచెన్ లో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రిల్స్ డోర్స్ కావాలని ప్రిన్సిపల్ తెలుపగా కలెక్టర్ స్పందిస్తూ గ్రిల్స్ డోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు రైఫిల్ షూటింగ్ రూమ్ కిచెన్ స్టోర్ అన్ని గదులు కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు సిద్ధంగా ఉన్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారుఈ కార్యక్రమంలో డీఈవో విజయ కుమారి కీసర ఎమ్మార్వో అశోక్ ప్రిన్సిపల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పరిశుభ్రతతో పౌష్టికాహారాన్ని అందించాలి

## - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా





**మేడ్చల్‌కలెక్టరేట్, సెప్టెంబర్ 03, (తెలంగాణ దిశ)** :చిన్నారులకు ఆట పాటలతో, ఆట వస్తువులతో విద్యను, పరిశుభ్రతతో పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. బుధవారం లాల్ గడి మలక్ పేట్ లోని హెచ్ బిఎల్ భగీరథ్ బాలల వికాస కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు హాజరవుతున్నారా అన్ని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని బడికి తీసుకురావాలని అదనపు కలెక్టరు సూచించారు. గర్భిణీ మహిళలు ఎంత మంది వస్తున్నారని, వారికి గుడ్లు పౌష్టికాహారం తప్పని సరిగా అందిచాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. పుట్టినరోజు ఉన్న విద్యార్థులకు బొమ్మలను కానుకలను అదనపు కలెక్టరు అందించారు. అంగన్ వాడీ సెంటర్ లో త్రాగునీరు, టాయిలెట్స్ ఎల్ట్రిసిటి మెయింటెనెన్స్ బాగున్నాయని అంగన్ వాడీ టీచర్లను అదనపు కలెక్టరు అభినందించారు.

# యువసేన గణనాథునికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు





**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 03, (తెలంగాణ దిశ)** : యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని టీఎస్ఐసి కాలనీలో ఏర్పాటు చేసిన భారీ గణనాథునికి బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శించిన ప్రతిష్టించిన గణనాధుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గణనాధుని కృపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, అభిషేక్ రెడ్డి, నాను, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న

## - జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ





**హైదరాబాద్, ఆగస్టు 03, (తెలంగాణ దిశ)** :అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న ఇద్దరు సీనియర్ జర్నలిస్టులను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడబ్ల్యూజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరరావును ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు, ఐఎఫ్ డబ్ల్యూజె కార్యదర్శి పులిపలుపుల ఆనందం బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావును వారు పరామర్శించారు. రామారావు ఎడమకాలు తుంటి విరగడంతో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఈసీఐఎల్ లోని ఆయన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఫెడరేషన్ నాయకులు మామిడి సోమయ్య, ఆనందం తో పాటు రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జెమిని నాగరాజు, మేడ్చల్ జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, నాయకులు గడ్డమీది అశోక్, కొండా సంజీవ్ కుమార్ తదితరులు రామారావు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

# గణపతి మంటపాలలో ప్రత్యేక పూజలు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 03 (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు గణేశుడి మంటపాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిజాంపేట పరిధిలోని మల్లన్న గుడి, జర్నలిస్టు కాలనీ, బండారి లే అవుట్, ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప తదితర బస్తీలలో గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నిజాంపేట్ జర్నలిస్టు కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు మారుతి సాగర్, ఆలయ కమిటీ చైర్మన్ ఎ. గోవిందరావు, కృష్ణారావు, సత్యనారాయణ, వెంకట్, లాలయ్య, దేవేందర్, రమేష్, రాము, జీతయ్యలు పాల్గొన్నారు. స్వామి వారికి టేకుల సుధాకర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# గణనాధుని నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

## - జిల్లా అదనప కలెక్టర్ రాధికా గుప్తా






**నాగారం, సెప్టెంబర్ 3, (తెలంగాణ దిశ)** :గణనాధుని నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని చెరువులను బుధవారం మున్సిపల్ ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ రాధికా గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా రానున్న మూడు రోజుల్లో భారీ సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనుండటంతో నిమజ్జన ఏర్పాటను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా సురక్షితంగా జరిగేలా సంబంధిత విభాగాలకు సూచనలు సూచించారు. ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ బి. నాగేశ్వర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ టి. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ పురిలో హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం ఆసియన్ గ్రానిటో టైల్స్ షోరూమ్ ప్రారంభం







**కాప్రా, సెప్టెంబర్ 03, (తెలంగాణ దిశ)** : సైనిక్ పురిలో ఈశ్వరపురి కాలనీ, హై-టెన్షన్ రోడ్ లో "హ్యాపీ సిరామిక్స్ ప్రీమియం ఆసియన్ గ్రానిటో టైల్స్ షోరూమ్"ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం ప్రొప్రైటర్ ఎన్. రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆధునికరించిన షో రూమ్ లో ఏజీయల్ ప్రీమియం టైల్స్, బాత్ రూమ్ గృహపకరణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా లగ్జరీ, హస్తకళతో కూడిన టైల్స్, గృహపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, సౌందర్యం ఆవిష్కరణల కలయికకు ఏజీఎల్ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఇందులో ప్రత్యేకమైన, ఆకర్షణీయమైన ఆసియన్ గ్రానిటో టైల్స్ కలెక్షన్ అందుబాటులో ఉందన్నారు. డిజైన్, క్వాలిటీ, ఇన్నోవేషన్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందన్నారు.



ఈ కార్యక్రమంలో ఏజీయల్ టైల్స్ అసోసియేట్ డైరెక్టర్ షానాక్ పటేల్, ఏజీయల్ టైల్స్ ఏవిపి మిస్టర్ పరేష్ రావాని, ఏజీయల్ టైల్స్ డిజిఎం జాన్ కె మామెన్,ఏజీఎల్ టైల్స్ ఆర్ఎస్ఎం కెఆర్ రమేష్, ఏజీయల్ టైల్స్ అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ అబ్దుల్ ఘనీ, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి షేక్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కొత్త చరిత్ర సృష్టిస్తున్న భారత్

ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న భారత్ ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక రంగంలో తనదైన ముద్ర వేస్తోంది. 140 కోట్లకు పైగా జనాభాతో అపారమైన మానవ వనరులతో బలమైన దేశీయ డిమాండ్‌తో ఇండియా దూసుకుపోతుంది. తాజాగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి కొత్త చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో జపాన్‌ను అధిగమించడం ఒక ముఖ్యమైన మైలురాయి. కేవలం రెండున్నర నుంచి మూడేళ్లలో జర్మనీని కూడా దాటి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్ ఈ స్థాయికి చేరుకోవడానికి అనేక కారణాలు దోహదపడ్డాయనే చెప్పాలి. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం ఇటీవల నీతి ఆయోగ్ సమావేశంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి గణాంకాలను తెలుపుతూ.. భారతదేశం 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని స్పష్టం చేశారు. బలమైన దేశీయ వినియోగం భారతదేశంలో భారీ జనాభా ఉండడం వల్ల దేశీయంగా వస్తువులు, సేవల వినియోగం గణనీయంగా పెరిగింది. ఇది ఆర్థిక వ్యవస్థకు ఒక స్థిరమైన పునాదిని అందించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరుగుదల ఆర్థిక వృద్ధికి దోహదపడింది. మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, పోర్టులు, విద్యుత్), డిజిటల్ ఇండియా వంటి పథకాలలో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఊు, దివాలా కోడ్ వంటి సంస్కరణలు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. వ్యాపారం చేయడానికి సులువుగా ఉండే వాతావరణాన్ని కల్పించాయి. 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాయి. ఐటీ, సాఫ్ట్‌వేర్ సేవలు వంటి వాటిలో భారత్ ఈ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. సేవల రంగం జీడీపీలో సింహభాగాన్ని కలిగి ఉంది. స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి తీసుకున్న చర్యలు, ప్రభుత్వ ఆర్థిక విధానాలు స్థిరత్వాన్ని అందించాయి. ఇది పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. చైనా మీద ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని చూస్తున్న ప్రపంచ కంపెనీలు, భారతదేశాన్ని ఒక ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూస్తున్నాయి. ముఖ్యంగా ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు భారతదేశంలో తమ ఉత్పత్తిని పెంచాలని చూస్తున్నాయి. నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు.. డోనాల్డ్ ట్రంప్ వంటి వారు ఆపిల్ ఫోన్ల తయారీ అమెరికాలోనే జరగాలని డిమాడ్ చేస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారతదేశం ఆపిల్ ఫోన్లను మరింత చౌకగా తయారు చేయగల దేశంగా భారత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశానికి పెద్ద సానుకూల అంశం. రెండో విడత అసెట్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ను సిద్ధం చేస్తున్నట్లు.. దీనిని ఆగస్టులో ప్రకటిస్తామని సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇది ప్రభుత్వానికి మరింత ఆదాయాన్ని సమకూర్చి, పెట్టుబడులకు దోహదపడుతుంది. ప్రస్తుతం ఈ ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థల్లో అమెరికా, చైనా, జర్మనీ ఉన్నాయి. 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ప్రధాని మోదీ చెబుతూ వస్తున్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాలను వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల అభివృద్ధి, పరిశోధన అభివృద్ధి వంటి రంగాలపై మరింత దృష్టి పెట్టడం అవసరం. భారతదేశం కేవలం ఆర్థికంగానే కాకుండా ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని కూడా పెంచుకుంటోంది. 'విశ్వగురు'గా మారాలన్న లక్ష్యం, ఆర్థిక బలోపేతంతో మరింత సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ సాఫీగా ముందుకు సాగుతోంది. బలమైన సూక్ష్మ ఆర్థిక వనరులు, ఆర్థిక విధానాల్లో స్థిరత్వం ఇందుకు దోహదపడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, కమోడిటీ ధరల పెరుగుదల, భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావంతో ఫైనాన్షియల్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు మొదలైన సవాళ్లను ఎదుర్కొంటోంది. 2031 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ భారత ఆర్థిక వ్యవస్థ కోసం ఒక నివేదికను విడుదల చేసింది. ఈ కాలంలో దేశ జిడిపి వార్షిక వృద్ధి రేటు 6.7 శాతానికి తగ్గుతుంది. 2025 ఆర్థిక సంవత్సరం నుండి 2031 ఆర్థిక సంవత్సరం వరకు వార్షిక జీడీపీ కోవిడ్ మహమ్మారికి ముందు దశాబ్దంలో (10 సంవత్సరాలు) సగటు వృద్ధి రేటు 6.6 శాతంగా ఉంటుందని కూడా పేర్కొంది. ప్రపంచ పరిస్థితులలో ఏదైనా పెరుగుదల, భౌగోళిక–రాజకీయ ఉద్రిక్తత సరఫరా గొలుసులో అంతరాయం కలిగించవచ్చు దేశాల మధ్య వాణిజ్యంలో అంతరాయం ఏర్పడవచ్చు. ముడి చమురు ధరలు పెరగవచ్చు. ప్రపంచ సమస్యలు దేశ ద్రవ్యోల్బణం రేటును ప్రభావితం చేయవచ్చు. ఇన్‌పుట్ ఖర్చులు పెరగవచ్చుఆర్థిక లోటును తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ప్రభావం అభివృద్ధిపై కూడా కనిపించాలి. నివేదికలో, వాతావరణ పరిస్థితులు, భౌగోళిక–రాజకీయ అనిశ్చితులు వృద్ధి, ద్రవ్యోల్బణానికి ప్రధాన ప్రమాదాలుగా పరిగణించబడ్డాయి.



## యోధుల త్యాగాలను కళ్లకుగట్టే

# సృజనాత్మక కళారూపాలు!

పిల్లల్లో సృజన అపారం. వారికి ఏది నేర్పిస్తే అదే చక్కగా నేర్చుకుంటారు. ప్రతిభను ఆవిష్కరిస్తారు. ఆద్యంతం సృజనాత్మకతను ప్రదర్శిస్తుంటారు. పిల్లలను అక్కున చేర్చుకుని వారికి సమగ్రమైన పద్ధతుల్లో విద్యాబుద్ధులు నేర్పిస్తే ప్రతిభతో దూసుకుపోతారు. పాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంటారు. సమాజంలో సామాజిక బాధ్యతలను తెలియజేస్తే వంటబట్టించుకుంటారు. అవసరమైనప్పుడు సేవా తత్పరతను ప్రదర్శిస్తుంటారు. కళల్లో ప్రోత్సహిస్తే ప్రదర్శించి భళా అని పిలిపించుకుంటారు. అలాంటి సృజనాత్మక విద్య, కళా సృజనకు వేదికలుగా విద్యాలయాలు నిలుస్తున్నాయి.

విజయవాడలోని జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యార్థినీ విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీసే అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. చరిత్రను వక్రీకరిస్తూ నాటక ప్రదర్శనలు, సినిమాలు వెల్లువలా వస్తున్న క్రమంలో వాస్తవ సత్యాలను ప్రజానీకానికి తెలియజేసేందుకు నా గమ్యం (భగత్‌సింగ్ స్ఫూర్తి), మన్యం పోరాటం (అల్లూరి సీతారామరాజు చరిత్ర), వీరగంధం (కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్ర–పుల్లరికి వ్యతిరేకంగా బ్రిటీషువారితో పోరాడిన నాయకుడు) వంటి నాటకాలను జాషువా సాంస్కృతిక వేదికతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి హైస్కూలు, రారుపబ్లిక్‌స్కూల్ (విజయవాడ ఒన్‌టౌన్), పాయకాపురం ప్రకాష్‌నగర్‌లోని రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, వివేకానంద, పబ్లిక్‌స్కూల్ (విజయవాడ అజిత్‌సింగ్‌నగర్), గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎస్ఎల్ఎం చైతన్య స్కూలు, గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరు కెఆర్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులు ఆయా నాటకాల్లో పాత్రలు పోషిస్తూ, దేశభక్తి గీతాలు, జానపదాలు ఆలపిస్తూ చరిత్రను ఉత్తేజకరంగా ప్రదర్శిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఈనెల 21 నుంచి 24 వరకూ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు జరగబోతున్నాయి. ఆగస్టు 13న విజయవాడ ఎంబివికెలో తుది ప్రదర్శనలు జరుగుతాయి. క్రాంతి కాన్వెంట్ ప్రిన్సిపాల్ వెనిగళ్ల అమ్మాజీ, రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ తాళ్లూరి శ్రీనివాసరావు తమ పాఠశాలల్లో పిల్లల చేత రిహార్సల్స్ చేయిస్తున్నారు. జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ పర్యవేక్షిస్తున్నారు.


క్రాంతి విద్యార్థుల అసమాన ప్రతిభ: నా గమ్యం (భగత్‌సింగ్ స్ఫూర్తి), మన్యం పోరాటం (అల్లూరి సీతారామరాజు చరిత్ర), వీరగంధం (కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్ర–పుల్లరికి వ్యతిరేకంగా బ్రిటీషు వారితో పోరాడిన నాయకుడు) వంటి నాటకాలను ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి హైస్కూల్, రారు పబ్లిక్ స్కూల్ (విజయవాడ ఒన్‌టౌన్), వివేకానంద పబ్లిక్‌స్కూల్ (విజయవాడ అజిత్‌సింగ్‌నగర్) పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఆయా నాటకాల్లో పాత్రలు పోషిస్తూ చరిత్రను కాపాడే కృషిలో పునీతమవుతున్నారు. ఈనెల 21 నుంచి 24 వరకూ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నాం. ఆగస్టు 13న విజయవాడ ఎంబివికెలో ప్రదర్శనలు జరుగుతాయి. గురుపూర్ణిమ సందర్భంగా ఈనెల 10న ఎన్టీఆర్‌జిల్లా జి.కొండూరు మండలం కవులూరులో మా గమ్యం నాటకాన్ని విద్యార్థినీ విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించా రు. అది పలుకలేని భాష నూరేళ్ల దీన ఘోష' అని పాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాద చెరలోని భారతమాత ధైన్యాన్ని అభినయం ద్వారా కళ్లకు కట్టారు. వెనువెంటనే ఆనాడు దేశమంతటా అలుము కున్న 'సైమన్‌గో బ్యాక్ ఉద్యమం రంగస్థలంపై ఆవిష్కృతం అవుతుం ది. 'బోలో స్వతంత్ర భారత్‌కీ జై..వందేమాతరం నినాదాలు మిన్న ంటాయి. స్వరాజ్యం మా జన్మహక్కు అని నినదించిన లాలాలజప తిరారు నేలకొరుగుతాడు. దేశస్వాతంత్ర్యం..సౌభాగ్యం కన్నా నా ప్రాణాలు గొప్పవి కావు. ఇక నా ప్రాణవాయువు దేశమంతటా వ్యాపిస్తుంది' అని సగర్వంగా భగత్‌సింగ్ చెబుతాడు.

**స్ఫూర్తిదాయకంగా రుషి విద్యాలయం విద్యార్థులు:** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి. ఆయనజరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం. భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపిన యోధుడు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో త్యాగం చేసినఅసమాన శూరుడు. మన్యం ప్రజల మాన ప్రాణ రక్షణకు తెల్లదొరలను ఎదిరించిన యువకిశోరం. ఆయన జీవితంలోని తుది ఘట్టాలను పట్టిచూపుతూసాగిన 'మన్యం పోరాటం' ను రుషి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు గుర్తుచేశారు.

**యువతకు 'వీరగంధం' మేల్కొలుపు:** 'దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిలో కన్నెగంటి హనుమంతు ఒకరు. ఆయన నడిపిన ఉద్యమాలను చూసి ఆనాటి తెల్లదొరలు గడగలాడారు. ఆనాటి అడవి పుల్లరి ఉద్యమం ఎందరికో స్ఫూర్తినిచ్చింది. భారతజాతి జనుల విముక్తికోసం తన లేలేత గుండెనెత్తుటిని తల్లి భారతి పాదాలకు పారాణి పూసిన నిష్కళంక దేశభక్తుడు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంపై పిడికిలి బిగించిన తొలితరం వీర విప్లవ సేనాని. తన దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించటం కోసం బ్రిటీష్‌వారు కాల్చేస్తారని తెలిసినా ఎదురొడ్డిన ధీరుడు' అంటూ మంగళగిరికి చెందిన ఎస్ఎల్ఎం చైతన్య స్కూలు విద్యార్థులు వీరగంధం పేరుతో తొలి స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు జీవిత చరిత్రను పట్టిచూపుతున్నారు. పల్నాడుప్రాంతంలో బ్రిటీష్ వారికి ఎదురొడ్డి పుల్లరి ఉద్యమం నడిపిన పోరాట యోధుడాయన.


**చరిత్రను కాపాడేలా కెఆర్ఆర్, వివేకానంద విద్యార్థులు:** నాడుదేశం కోసం త్యాగంచేసి త్యాగధనులను దేశద్రోహులుగా చిత్రీకరిచే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తూ వాస్తవ చరిత్ర ఘట్టాలను కళారూపాల ద్వారా కెఆర్ఆర్, వివేకానంద పాఠశాలల విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. ముస్లింలీగ్, హోంరూల్ ఉద్యమం, జలియన్‌వా లాబాగ్ దురంతం, ఖిలాఫత్ ఉద్యమం,చౌరీచౌరా సంఘటన, సైమన్ కమిషన్, ఉప్పుసత్యాగ్రహం, క్రిప్స్‌రాయబారం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి చారిత్రక ఘట్టాలను భావితరాలకు తెలియజేసేలా పలు కళారూపాలనుప్రదర్శిస్తున్నారు. జాషువాసాంస్కృతిక వేదిక బాధ్యులు ఐకాక్ న్యూటన్ఆధ్వర్యంలో కోలాటం, డప్పులు నేర్చుకుంటున్నారు.

# పుస్తకాలపై నిషేధం నిరంకుశ చర్య










ఎదురు కాల్పుల్లో ఫలానా అంతమంది ఉగ్రవాదులు మరణించారనో లేక ఉగ్రవాదుల దాడిలో ఇంతమంది సైనికులు మరణించారనో, కర్ఫ్యూ విధించారనో, ఇంటర్నెట్ నిరవధికంగా బంద్ పెట్టారనో, కార్బన్ సెర్చ్ నిర్వహించారనో, లేక ప్రజలు హర్తాళ్ పాటించారనో తప్పితే మన ప్రధాన స్రవంతి ప్రచార, ప్రసార సాధనాలు కశ్మీర్ గురించిన వార్తలు ఇవ్వవు. అక్కడ కూడా ఈ దేశంలోని మిగతా అన్ని రాష్ట్రాల్లో వలె జనం ఉన్నారు, ప్రభుత్వం ఉంది. జనం కష్టనష్టాలు ఆ ప్రభుత్వం పట్టించుకుంటుందా లేదా అనేది మీడియాకు అస్సలు పట్టలేదు. ఇక బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లలో ఉగ్రవాదం మీద సినిమా అంటూ తీస్తే అది కశ్మీర్ అయి ఉంటుంది. ఉగ్రవాదులు ముస్లిములై ఉంటారు. ఒక రాష్ట్రాన్ని, అందలి ప్రజానీ కాన్ని ఈ విధంగా నేరస్థులుగా చిత్రించడం ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో చెల్లుబాటు కావడం నిజంగా సిగ్గుచేటైన విషయం. 200 ఏళ్ల పాటు ఈ దేశాన్ని పాలించిన బ్రిటిష్ వాళ్ళు ఈ రకంగా కొన్ని ఆదివాసీ సమూహాల మీద నేరస్థ జాతులుగా ముద్ర వేసారు. స్వాతంత్ర్యానంతరం క్రమంగా ఆ జాబితాను పరిహరించారు. ఆంధ్ర రాష్ట్రంలో స్టూవర్టుపురం గ్రామం మీద దొంగల ఊరు అనే ముద్ర వేశారు. హేమలత లవణం వంటి సామాజిక కార్యకర్తలు ఆ పేరు రూపుమాపేందుకు విశేషంగా కృషి చేశారు. కానీ ఒకప్పుడు రాజసంస్థానంగా ఉన్న కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తే భారతదేశంలో విలీనం కావడానికి నిర్ణయించుకున్న అక్కడి ప్రజానీకాన్ని ఉగ్రవాద మూకగా చిత్రించడం ఎంతటి నేరం. దేశ రక్షణ అవసరాల రీత్యా, భౌగోళికంగా కశ్మీర్ చాలా కీలకమైన ప్రాంతం. కాబట్టి అక్కడి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి వారు తీసుకున్న విలీన నిర్ణయం సబబైనదని భావించేలా చెయ్యడం కేంద్ర ప్రభుత్వ కనీస బాధ్యత. అయితే ఈ బాధ్యత నిర్వర్తించడంలో వరుసవారీ ప్రభుత్వాలు అత్యంత నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించాయి. కశ్మీర్ ప్రజానీకాన్ని నిరాశకు గురి చేశాయి. ఇలాంటి సంక్షుభిత నేపథ్యంలో ఉగ్రవాదం వేళ్ళూనుకోవడం సహజ పరిణామక్రమం. అసోంలో, నాగాలాండ్‌లో, త్రిపుర రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షోభాలు తలెత్తాయి. చర్చల ద్వారా వాటిని పరిష్కరించుకోగలిగాం. కానీ కశ్మీర్ విషయానికి వచ్చేసరికి సైనిక బలప్రయోగం ద్వారా పరిష్కరించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఇది సమస్యను మరింత జఠిలం చెయ్యడమే కాకుండా అక్కడి ప్రజానీకం పరాయీకరణకు గురవడం మరింత విషాదం. మతతత్వ రాజకీయాలను ఆలంబనగా చేసుకున్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పరిస్థితులు మరింత దిగజారాయి. కశ్మీర్ రాష్ట్రానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ద్వారా ఒనగూడిన స్వయం ప్రతిపత్తిని 2019లో రద్దు చెయ్యడమే కాకుండా కశ్మీర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి ఎలాంటి విశేషాధికారాలు లేకుండా చేసి లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వమే అధికారం చెలాయిస్తుంది.

కశ్మీర్ పత్రికల మీదా, జర్నలిస్టుల మీద తీవ్ర నిర్బంధపూరిత చర్యలకు పాల్పడుతోంది. పాత్రికేయులైన సాజద్ గుల్, ఫహద్ షాల ఇంటి మీద ఎన్ఐఏ దాడి చేసి అరెస్టులు చేసింది. సనా ఇర్షాద్ మంటోకు పులిట్జర్ ఉత్తమ ఛాయాచిత్రకారుడిగా బహుమతి ప్రకటిస్తే దానిని అందుకోవడానికి వీలు లేకుండా మంటో విదేశీయానానికి నిరాకరించింది. అనేకమంది జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, మేధావులను నో ఫ్లై లిస్టులో చేర్చింది. కశ్మీర్ అంశం మీద వివిధ అంతర్జాతీయ పత్రికలకు వ్యాసాలు రాసే అనేకమంది జర్నలిస్టులు తమ పాస్‌పోర్టులు ప్రభుత్వానికి స్వాధీనం చెయ్యాలని, లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని బెదిరించి మరీ పాస్ పోర్టులు లాగేసుకుంది. మానవ హక్కుల కార్యకర్త కుర్రమ్ పర్వేజ్‌ను అరెస్టు చేసింది. ఆర్టికల్ 370 రద్దు చెయ్యడం ద్వారా కశ్మీర్‌ను భారతదేశ ప్రధాన స్రవంతిలో అంతర్భాగం చేశామని, కశ్మీర్ అభివృద్ధికి అనేక ప్రణాళికలు వేశామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. అదే నిజమైతే ఇప్పుడు సాగిస్తున్న ఈ నిర్బంధకాండకు అర్థం ఏమిటి? దీనికి కొనసాగింపుగానే ఇప్పుడు కశ్మీర్‌పై వివిధ ప్రముఖ రచయితలు వెలువరించిన 25 పుస్తకాలను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పుస్తకాల జాబితాలో భారత రాజ్యాంగ నిపుణుడు, ప్రజా మేధావి ఎ.జి.నూరానీ రాసిన విస్తృతంగా ప్రశంసలు పొందిన ది కాశ్మీర్ డిస్ప్యూట్, బ్రిటిష్ రచయిత్రి, చరిత్రకారిణి విక్టోరియా స్కోఫీల్డ్ రాసిన కాశ్మీర్ ఇన్ కాన్ఫ్లిక్ట్ %–% ఇండియా, పాకిస్తాన్ అండ్ ది అన్‌ఎండింగ్ వార్, బుకర్ ప్రైజ్ విజేత అరుంధతి రారు రాసిన ఆజాది, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ సుమంత్ర బోస్ రాసిన కాంటెస్టెడ్ ల్యాండ్స్ ఉన్నాయి. నిషేధించబడిన పుస్తకాల్లో కొన్నిటిని పెంగ్విన్, బ్లూమ్స్‌బరీ, హార్పర్‌కాలిన్స్, పాన్ మాక్‌మిలన్ ఇండియా, రౌట్‌లెడ్జ్, వెర్సో బుక్స్ వంటి ప్రముఖ పుస్తక ప్రచురణా సంస్థలు ప్రచురించాయి. "ఈ పుస్తకాలు జమ్మూ కాశ్మీర్ చారిత్రక లేదా రాజకీయ వ్యాఖ్యానం ముసుగులో యువతను తప్పుదారి పట్టించడంలో, ఉగ్రవాదాన్ని స్తుతించడంలో, భారత రాజ్యంపై హింసను ప్రేరేపించడంలో కీలక పాత్ర పోషించాయి. ఇవి దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరంగా పరిణమించాయి" అని పేర్కొంటూ గవర్నరు ఆదేశాల మేరకు మొత్తం 25 పుస్తకాలను నిషేధించారు. ఇవి పస లేని ఆరోపణలు. ఒకపక్కన శ్రీనగర్‌లో చినార్ పుస్తక మహోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలోనే ఈ 25 పుస్తకాలను నిషేధించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. హిందుత్వ శక్తులు అధికారంలోకి వచ్చాక దేశంలో అసహన వాతావరణం పెరిగిపోవడం, కార్పొరేట్ మీడియా మోడీను తిరుగులేని నాయకుడిగా అవధులు మించి ప్రచారం చెయ్యడం, బిజెపి ప్రభుత్వ నియంతృత్వ పాలన పట్ల ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలు చేష్టలు ఉడిగిపోయినట్లు మిన్నకుండిపోయిన నేపథ్యంలో ఈ దేశంలో రచయితలే తొలిసారిగా నిరసన బావుటా ఎగురవేశారు. అవార్డ్ వాపసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తదనంతరం జెఎన్‌యు, జామియా మిలియాలతో మొదలుపెట్టి విద్యార్థిలోకం నిరసనలకు పూనుకున్నారు. రోహిత్ వేముల బలవన్మరణానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా షాహీన్ బాగ్ ఆందోళన, మహారాష్ట్ర రైతుల లాంగ్ మార్చ్, మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతుల సమరశీల ఆందోళన.. ఇలా పోరాటాల వెల్లువ సాగింది. రచయితలు అప్రకటిత శాసనకర్తలు అన్న నానుడిని నిజం చేస్తూ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు మొదలుపెట్టిన నిరసన హిందుత్వ శక్తులకు తొలి సవాలు విసిరారు. ఇప్పుడు నిషేధించబడిన 25 పుస్తకాలూ ప్రభుత్వ ఆధిపత్య ధోరణులను ఎండగట్టేవే. అందుకే ఈ నిషేధం. ప్రజాస్వామికవాదులు అందరూ ముక్తకంఠంతో ఈ నిషేధాన్ని నిరసించాలి.

# విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ భావజాలాన్నిరుద్దే యత్నం : కేరళ




తిరువనంతపురం : యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) విడుదల చేసిన అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్ఒసిఎఫ్)పై కేరళ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిని "విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని రుద్దడానికి ఉద్దేశించిన చర్య"గా పేర్కొంది. ఎల్ఒసిఎఫ్‌పై అభ్యంతరాలను కేంద్రానికి సమర్పించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ప్రతిస్పందనను రూపొందించే బాధ్యతను విజయన్ ప్రభుత్వం కేరళ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (కెఎస్‌హెచ్ఇసి)కి అప్పగించింది. ముసాయిదా నమూనా పాఠ్యాంశాలను సమీక్షించడానికి మరియు సమగ్ర మూల్యాంకనం కోసం మంగళవారం ఒక కమిటీని నియమించనుందని విధాన ఆలోచనా మండలి కార్యనిర్వాహక కౌన్సిల్ వైస్ చైర్‌పర్సన్ రాజన్ గురుకుల్ తెలిపారు. ముసాయిదాల ప్రాథమిక సమీక్షలో అవి తిరోగమనం, అశాస్త్రీయం మరియు ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నాయని తేలిందని కేరళ ఉన్నత విద్యామంత్రి ఆర్.బిందు తెలిపారు. యుజిసి ప్రతిపాదించిన బహుళ విభాగ మరియు సమగ్ర విద్య లక్ష్యాలకు ఈ పాఠ్యాంశాలు విరుద్ధంగా ఉన్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ముసాయిదా పాఠ్యాంశాలు విద్యాపరమైన ఆలోచనలను తిరస్కరిస్తున్నాయని, భాషా అధ్యయనాల ప్రాముఖ్యతను విస్మరిస్తున్నాయని అన్నారు. కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) మరియు పర్యావరణ, సామాజిక మరియు పాలన (ఇఎస్‌జి) ప్రణాళికలో 'రామరాజ్యం'ను చేర్చడంపై మండిపడ్డారు. వాణిజ్య పాఠ్యాంశాల్లో ఉపనిషత్తులు, మహాభారతం మరియు కౌటిల్యుడి అర్థశాస్త్రంలను ప్రవేశపెట్టడం, స్వాతంత్ర్య ఉద్యమం గురించిన అభ్యాస జాబితాలో దీనదయాళ్ ఉపాధ్యాయ, సావర్కర్‌ల జీవిత చరిత్రలను చేర్చడాన్ని కూడా విమర్శించారు. ఈ మార్పులు కాషాయీ కరణను తీవ్రతరం చేయడానికి, అశాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడానికి ఉద్దేశించబడినవని అన్నారు. ఇవి విద్యా స్వేచ్ఛను, ఉన్నత విద్య నాణ్యతను దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటువంటి అజెండా మన విద్యాసంస్థల్లో అసహనం మరియు అశాంతికి దారితీస్తుందని సూచించారు. ఆంత్రోపాలజీ, కెమిస్ట్రీ, కామర్స్, ఎకనామిక్స్, జియాలజీ, హోమ్‌సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ మరియు పొలిటికల్ సైన్స్‌లకు సంబంధించిన ముసాయిదా పాఠ్యాంశాలను యుజిసి ఇటీవల ప్రచురించింది. వాటిపై ప్రజల అభిప్రాయాన్ని ఆహ్వానించింది. తొమ్మిది సబ్జెక్టులకు విడుదల చేసిన ఎల్ఒసిఎఫ్‌పై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి.

# పేరుకుపోతున్న డిఏ బకాయిలు

## ఉద్యోగుల్లో ఆందోళన!




**అమరావతి,తెలంగాణ దిశ :** ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన డిఏ బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇప్పటివరకు మూడు డిఏలు పెండింగ్లో ఉండగా, నాలుగో డిఏ కూడా కొద్ది రోజుల్లో జత కాబోతోంది. దీనితో కలిపితే వది నుండి 12 వేల కోట్ల రూపాయలు ఉద్యోగులకు చెల్లించాల్సిఉంటుందని ఆర్థికశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోవడం పట్ల ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ బకాలు కోసం ఎన్నిసార్లు వినతులు చేసుకున్నా ఫలితం ఉండటం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018లో 2.73 శాతంగా ఉన్న డిఏ 2023 జూలై నాటికి 33.67 శాతానికి చేరుకుంది. అయితే అప్పటి నుంచి డిఏ విడుదల కావడం లేదు. అనేక సార్లు ఉద్యోగులతో ఆర్థికశాఖ సమావేశాలు నిర్వహిం చడం, మధ్యలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీలు జరగడం, వాటిల్లో ఉద్యోగులు తమ డిమాండ్లను వెల్లడిం చడం మాత్రమే కనిపించింది తప్ప పరిష్కారం మాత్రం కనిపింలేదు. రెండు రోజుల క్రితం జరిగిన జెఎన్ సి సమావేశంలో ఇదే అంశంపై చర్చ జరిగింది. ఆ మరుసటి రోజు జరిగిన మంత్రివర్గ భేటీలో డిఏల ప్రకటన ఉంటుందని ఆశగా ఎదురుచూసినప్పటికీ నిరాశ తప్పలేదు. ఇదే సమయం పిఆర్ సి కమిషన్ నియామకం జరిగినప్పటికీ, ఎప్పుడు చర్చలు ఉంటాయి. ఎప్పుడు నివేదిక ఉంటుంది. ఎప్పుడు అమలులోకి వస్తుందో తెలియని పరిస్థితి ఉందని ఉద్యోగులు వాపోతున్నారు.

# పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కొత్తపల్లి బిజెపి శ్రేణులు

## మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం





**కరీంనగర్,తెలంగాణ దిశ :** బిజెపి పార్టీపై,కేంద్ర మంత్రివర్యులు బండిసంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై కొత్తపల్లి బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు. మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ, ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను మండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని,ఓట్ చోరీ జరిగితే తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయి..?అని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం, దేశం కోసం , దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుంది. వీటి కోసం బీజేపీ పని చేయడం తప్పు...? బిజెపి గురించి దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ అడ్రస్సును ప్రజలు దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకో వడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక, బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు.

కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్కు ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీ తో గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును, కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహాస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# హెచ్చరికలతో సరా?

విజయవాడ,తెలంగాణ దిశ : మధ్యకాలంలో టీడీపీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు చాలా ఎక్కువగా వాడుతున్న పదం నేను "95 నాటి చంద్రబాబుని.. ఎవరి అలసత్వాన్ని ఉపేక్షించను "అని. కానీ జరుగుతున్న పరిణామా లు చూస్తుంటే అప్పటి స్ట్రిక్ట్ చంద్రబాబు మళ్లీ కనబడడం కష్టమేనా అని అనుమానాలు వస్తున్నాయి. వరుస పెట్టి పార్టీ నాయకులు వివాదాల్లో చిక్కుకుంటున్నా కొంతమంది హద్దు దాటి ప్రవర్తిస్తున్నా చంద్రబాబు హెచ్చరికలు వరకు మాత్రమే పరిమితం అయిపోతున్నా రా అన్న చర్చ పార్టీ వర్గాల్లో సైతం మొదలైంది.ఈ ఒక్క నెలలోనే టిడిపి నాయకులు నాలుగు పెద్ద వివాదాల్లో చిక్కుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమా రిలీజ్ అవుతుంటే ఆ సినిమాను ఆడనివ్వం అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్ ప్రసాద్ హెచ్చరిస్తున్నట్టుగా ఉన్న ఆడియో రిలీజ్ అయింది. అందులో వాడిన దుర్భాషలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్ని తీవ్రంగా బాధపెట్టాయి. దానితో వాళ్ళు నిరసనలకి దిగారు. ఆడియో తనది కాదనిఎమ్మెల్యే ఎంత చెప్పినా చాలామంది అదిఆయనదే అని నమ్ము తున్నారు. చంద్రబాబు సైతం ఎమ్మెల్యేని పిలిపించి మందలిం చా రుకానీ ఇప్పటికీ ఆ వివాదం చల్లబడలేదు. నెల్లూరు అరుణ విషయం పార్టీ ఇమేజ్‌ను బాగా దెబ్బతీసింది. ఆమె సన్నిహితుడు యావజ్జీవ ఖైదీ శ్రీకాంత్‌కి పెరోల్ లభించేలా ఇద్దరు టిడిపి ఎమ్మెల్యేలు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. అది అటు ఇటు తిరిగి ఏకంగా హోంశాఖకు అంటుకుంది. ప్రస్తుతం శ్రీకాంత్ తిరిగి జైలుకు వెళ్లిపోగఅరుణ కూడా అరెస్టు అయింది. దీనిపై హోంమంత్రి స్వయంగా మీడియాకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తమను వేధిస్తున్నాడు అంటూ ఒక మహిళ మీడియా ముందుకు వచ్చారు. అసభ్యకరమైన వేధింపులు ఎదుర్కొన్నామని ఆరోపణలు చేశారు. దీని ఎమ్మెల్యే స్పందిస్తూ తనపై జరిగిన కుట్రగా ఖండించా రు. ఇవన్నీ కూడా ఇండైరెక్టుగానో లేక ఆడియోలపరం గానో నేతలు వివాదాల్లో చిక్కుకున్నవి. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్ని పరిధిలూ దాటేశారు. విధుల్లో ఉన్న అటవీ సిబ్బందిపై తన అనుచరులతోపాటు దాడి చేసినట్టున్న విజువల్స్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిలో అటవీశాఖ డైరెక్ట్ గా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతిలో ఉంది. దీనితో ఆయన సీరియస్ అయ్యారు. మరోవైపు సీఎం చంద్రబాబు కూడా ఎవరిని వదిలిపెట్టొద్దంటూ పోలీసులను ఆదేశించడంతో ఎమ్మెల్యేపై కేసు నమోదైంది. ఈ నాలుగు వివాదాలు ఒక్క నెలలోనే బయటపడడం అనేది ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలలో కొంతమంది ఎంత లెక్క చేయకుండా ప్రవర్తిస్తున్నారో అన్న నిజాన్ని బయటపెట్టింది. ఇలాంటి వివాదాలు వరుస పెట్టి బయటపడుతున్నా "చంద్రబాబు మండిపడ్డారు "నేతల్ని హెచ్చరించారు 'ఇలాంటి హెడ్డింగ్స్‌కి వార్తలు పరిమితం అవుతున్నాయి తప్ప ఆయన తనదైన శైలిలో యాక్షన్ తీసుకున్న సూచనలు కనిపించడం లేదు. 2024లో గెలిచి పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో అసభ్యకరమైన వీడియోలో కనిపించినందుకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు చంద్రబాబు. అలాంటి ఫైర్‌నే తెలుగు ప్రజలు చంద్రబాబు నుంచి ఎదురుచూసేది.నిజంగానే 1995-99 మధ్య చంద్రబాబు అంటే స్ట్రిక్ట్ పొలిటీషియన్, క్రమశిక్షణ కలిగిన అడ్మినిస్ట్రేటర్‌గా దేశవ్యాప్తంగా పేరు ఉండేది. ఆయన కూడా అది గమనించి "తాను 95మోడల్ చంద్రబాబు "గానే పని చేస్తానని పదేపదే చెబుతున్నారు. కానీ గ్రౌండ్ రియాల్టీ అలా కనిపించడం లేదన్న వాదన ఉంది. ఆయన మనసులో ఏముందో తెలియదు గానీ పార్టీ క్రమశిక్షణపరంగా సామాన్య తెలుగు ప్రజలు ఎదురుచూస్తున్న చంద్రబాబు పనితీరు ఇదైతే మాత్రం కాదు అనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# గుండారంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవ వైభవం

**- గ్రామంలో ఆధ్యాత్మికత అనుభూతి**
**- గ్రామంలోని పలువురు సేవకులను గుర్తించి సత్కారం**
**- గ్రామ సేవ ముక్తినందిస్తుంది.**
**-సత్యసాయి సమితి, 8వ కాలనీ కన్వీనర్ నూక రమేష్**



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలోరాత్రి సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమం శ్రీ సత్యసాయి గ్రామోత్సవం 8వ కాలనీ సమితి ఆధ్వర్యంలో గుండారం లో భక్తి, సేవా భావంతో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామ వీధుల గుండా భగవాన్ నామసంకీర్తన భజన కార్యక్రమం, జి.రాజయ్య గారి ఇంటి నుండి హనుమాన్ దేవస్లయ్ వరకు నిర్వహించిన స్వామివారి పల్లకీ సేవకు గ్రామస్తులు మంగళహార తులతో స్వాగతం పలికారు. ఇంటింటా సాయి ప్రతి ఇంట సాయి కార్యక్రమంలో భాగంగా నూతన భక్తులకు స్వామివారి చిత్రపటాల ను అందించారు. తదుపరి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూరహోమం, కుంకుమ పూజ, బాలవి కాస్ వారిచే వేద పారాయణం, అష్టోత్తరం, తధితర ఆధాత్మిక కార్యక్రమాలను తిలకిస్తూ భక్తిలో లీనమయ్యారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య, ఆశా కార్మికులు, వైద్య సేవకులు ఏఎన్ఎం ఆలయ అర్చకులు, సేవకులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలను కొనియా సన్మానించారు. భీమరథ శాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఒకా జంటకు పాద పూజా చేసి ఘనంగా సన్మానించారు. భక్తి పారవశ్యంలో లీనమై అందరూ సంతోష సంబరాలతో జరుపుకున్న ఈ వేడుక అందరికి ఆధ్యాత్మికత అనుభూతినిచ్చింది. భక్తితో స్వామివారిని వేడుకొని, నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రసాదం ఆరగించినారు. 8వ కాలనీ సత్యసాయి సమితి ప్రాథమిక సభ్యులు, భజన మండలి, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించిన ఈ ఉత్సవ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సమితి 8వ కాలనీ సమితి కన్వీనర్ నూక రమేష్ సందేశం ఇస్తూ అందరూ సామూహికంగా పెదవులతో ప్రార్థిస్తూ, తమ చేతులతో సేవ చేయాలని, లవ్ ఆల్-సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్-హర్ట్ నెవెర్ అనే సత్యసాయి నినాదంతో ముందుకు నడుస్తున్న సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు గ్రామ సేవచేసి ముక్తిని పొందాలనే సత్యాన్ని, సాయి బోధనలు, సంస్థ సేవలను వివరించారు. ఇంకా ఈ గ్రామోత్సవంలో సత్యసాయి సమితి పెద్దపెల్లి జిల్లా కోఆర్డినేటర్లు రాజేశం, సుబ్బారావు, ఉదయ్, ఇందిరా కుమారి, సేవదల్ కే బుగ్గాజి, మహేందర్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, టి. శ్రీనివాస్, భాస్కర్ మహిళా సేవాదళ్ రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, జి.రాజయ్య, టి శ్రీనివాస్, ఏ మహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ, పుర ప్రముఖులు, గ్రామస్తులు, భక్తులు, బాల వికాస్ చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎప్పుడూ సోషల్ మీడియాలోనే ఉంటారా ? ఉద్యోగం రెడీ..!



ముంబయి : ఎప్పుడు చూసినా సోషల్ మీడియాలో బిజీగా ఉండే వారిని చూస్తూనే ఉంటాం.. ఎక్కువ సమయం ఫోన్‌తోనే గడిపేవారు చాలా ఎక్కువమంది ఉంటారు..! ఇలాంటివారే కావాలని, ఉద్యోగం ఇస్తామని ఓ కంపెనీ సీఈఓ ఇచ్చిన జాబ్ ఆఫర్ ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. ముంబయిలోని మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు విరాజ్‌సేథ్ ఈ జాబ్ ఆఫర్ చేశారు.

అర్హతలేం కావాలంటే : " మాంక్-ఇలో పనిచేసేందుకు డూమ్ స్క్రోలర్స్ కావాలి. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ తాజా విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేవారు కనీసం ఆరు గంటలు ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ ను స్క్రోల్ చేయాలి.

కంటెంట్ క్రియేటర్ కల్చర్‌లో నిమగ్నమై ఉండాలి. కంటెంట్ క్రియేటర్ల గురించి తెలిసి ఉండాలి "అని చేయాల్సిన పని గురించి విరాజ్ లింక్డిన్, ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లో వివరంగా పోస్టు పెట్టారు. అలాగే హిందీ, ఇంగ్లీష్‌లో నైపుణ్యం ఉండాలని, ఎక్సెల్ వాడకం తెలిసి ఉండాలని రాసుకొచ్చారు. ఇది ఫుల్‌టైం ఉద్యోగం అని చెప్పారు. జీతం వివరా లను మాత్రం వెల్లడించలేదు.

భిన్నాభిప్రాయాలు : ఈ ఉద్యోగ ప్రకటనపై సోషల్ మీడియా వేదికగా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "నేను 19 గంటలు ఆన్‌లైన్‌లోఉంటాను. అయితే నేను ఓవర్ క్వాలిఫైడా..? " అని ఫన్నీగా ఒకరు కామెంట్ పెట్టారు."కాలం మారింది. సోషల్ మీడియా అధికంగా వాడటం గతంలో ప్రమాదకరం అనేవారు. ఇప్పుడు ఫుల్ టైమ్ జాబ్ లభిస్తోంది " అని ఇంకొకరు పోస్ట్ చేశారు. "ఎక్కువ టైం స్క్రీన్ చూస్తే ఇప్పుడు జీతం లభించనుంది" అంటూ మరొకరు స్పందించారు. ఇలా చాలామంది స్పందిస్తున్నారు. డూమ్ స్క్రోలర్ అంటే ?: ఎక్కువ సమయంలో ఫోన్ స్క్రీన్ స్క్రోల్ చేస్తూ గడిపేవారిని డూమ్ స్క్రోలర్ అని అంటారు. ముఖ్యంగా వారు స్క్రోల్ చేసే వాటిలో ప్రతికూల, ఆందోళన కలిగించే స్టోరీస్ ఉంటా యి.

తర్వాత కాలంలో ఆ పదానికి అర్థం మారింది. ఎక్కువ సమయం స్క్రీన్ చూసేవారిని ఎవరినైనా డూమ్ స్క్రోలర్‌గా పిలుస్తున్నారు. ఇక, డిజిటల్ మీడియా ఏజెన్సీ మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా రణవీర్ అల్హాబాదియా కూడా ఉన్నారు. అతడు కొన్ని నెలల క్రితం వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గన్న వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శఅంగారం పైన ప్రశ్నించి వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్,తెలంగాణ దిశ : రాష్ట్రంలో భారీ వర్షాలు మళ్లీ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇప్పటికే ఉత్తర తెలంగాణ భారీ వర్షాలతో అతలాకుతలమైంది. రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, నిండు కుండల్లా తయారయ్యాయి. మళ్లీ భారీ వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. నేటి నుంచి సెప్టెంబర్ 4 వరకు భారీ వర్షాలు కురసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. రాగల 48 గంటల్లో వాతావరణం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో కుమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ఉపాధ్యాయునిపై క్రిమినల్ కేసు

జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు.వివరాల ప్రకారం, ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యపై వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్, పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణ లు ఉన్నాయని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా, 21/22-08-2025 అర్ధరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్ లో హానికరమైన పురుగుమందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీని వల్ల 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందుతున్నారన్నారు.ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల ని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు.రాజేందర్ పై భూపాల పల్లి పోలీస్ స్టేషన్లో సిఐ నరేష్ కుమార్‌క్రైమ్ నెం.467/2025 యూ/ఎస్ 109 బీ ఎన్ ఎస్ హత్యయత్నం కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.



## ప్రీమియం బైకులపై జీఎస్టీ భారం

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణల నిర్ణయం అనేక వర్గాల్లో సంతోషాన్ని పెంచింది. అయితే, బైక్ ప్రియులకు మాత్రమే ఇది బ్యాడ్‌న్యూస్ అయింది. ముఖ్యంగా ఎక్కువ సామర్థ్యం కలిగిన మోటార్‌సైకిళ్లను కొనాలనుకునే వారికి ఇది అసంతృప్తిని కలిగించవచ్చు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రీమియం మోటార్‌సైకిళ్లు, ముఖ్యంగా 350సీసీ, అంతకంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న బైకుల ధరలు పెరగనున్నాయి. ఇదే సమయంలో తక్కువ సామర్థ్యం ఉన్న బైక్ ధరలు మాత్రం తగ్గనున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అంశమే వైరల్ అవుతోంది. కేంద్రం జీఎస్టీ శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండింటికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఇప్పటి శ్లాబుల ప్రకారం 350సీసీ వరకు ఉన్న మోటార్‌సైకిళ్లపై 28 శాతంగా ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గుతుంది. సెస్ కూడా కలుపుకుంటే 31 శాతానికి చేరుతుంది. సంస్కరణల్లో భాగంగా 2 శ్లాబులకు జీఎస్టీ పరిమితమైతే, 12%, 28% శ్లాబులు ఉండవు. కాబట్టి చాలావరకు ఉత్పత్తులు 5%, 18% పరిధిలోకి చేరతాయి. లగ్జరీ, సిన్ గూడ్స్ మాత్రమే అత్యధిక 40 శాతం జీఎస్టీ పరిధిలోకి వెళ్తాయి. దీని ప్రకారం, 350సీసీ ఆపైన మోటార్‌సైకిళ్లు లగ్జరీ కిందకు రానున్నందున, వాటిపై 40 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనికి అదనంగా 3 శాతం సెస్సు ఫలితంగా ఈ బైకుల ధరలు భారీగా పెరుగుతాయి. అయితే, కొవిడ్ తర్వాత వినియోగదారుల కొనుగోలు ధోరణిలో వచ్చిన మార్పు కారణంగా ఇటీవల ప్రీమియం బైకులను కొనేవారి సంఖ్య పెరుగుతోంది.

## టారిఫ్‌ల దెబ్బకు కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ, : దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగు తున్నది. భారత ఉత్పత్తులపై అమెరికా ప్రతీకార సుంకాల విధింపు అమలులోకి రావడంతో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. వరుసగా రెండోరోజు గురువారం ఇంట్రాడేలో 800 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 705.97 పాయింట్లు కోల్పోయి 80,080.57 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 211.15 పాయింట్లు కోల్పోయి 24,500.90 వద్ద స్థిరపడింది. దీంతో వరుసగా రెండు రోజుల్లో సెన్సెక్స్ 1,555 పాయింట్లు నష్టపోవడంతో మదుపరులు పది లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్‌ఈలో లిట్కస్టైన కంపెనీల విలువ రూ.9,69,740.79 కోట్లు కరిగిపోయి రూ.4,45,17,222.66 కోట్లు(5.08 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది.

## టీ4 సిరీస్‌లో కొత్త ఫోన్ విడుదల చేసిన వీవో



ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వీవో భారత మార్కెట్లో తన టీ-సిరీస్ కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. ఈ సిరీస్‌లో ఆరో ఫోన్‌గా తెచ్చిన వీవో టీ4 ప్రో స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4 ప్రాసెసర్, 50 ఎంపీ కెమెరా, 6,500 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఆండ్రాయిడ్ 15 ఫన్‌టచ్ ఓఎస్15తో వచ్చే ఈ ఫోన్ 6.77 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ క్వాడ్ కర్వ్‌డ్ అమోల్డ్ డిస్‌ప్లే, 120హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు కలిగి ఉంది. ముఖ్యంగా నాలుగేళ్ల ఓఎస్ అప్‌డేట్, ఆరేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్ ఇస్తామని కంపెనీ తెలిపింది. బ్లేజ్ గోల్డ్, నిట్రో బ్లూ కలర్స్‌లో ఈ ఫోన్ లభిస్తుంది. మూడు వేరియంట్లలో విడుదల చేసిన ఈ ఫోన్ ధరలు 8జీబీ, 128జీబీ రూ. 27,999, 8జీబీ, 256జీబీ రూ. 29,999, 12జీబీ, 256జీబీ వేరియంట్ రూ. 31,999గా నిర్ణయించింది. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకు కార్డుల ద్వారా కస్టమర్లకు రూ. 3,000 వరకు డిస్కౌంట్ వర్తిస్తుంది. ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ. 3,000 వరకు తగ్గింపు పొందే వీలుంటుంది. ఈ నెల 29 నుంచి వీవో అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్‌కార్ట్, ఇతర స్టోర్లలో అమ్మకాలు మొదలవుతాయని కంపెనీ వెల్లడించింది.

## ద్విచక్ర వాహన విక్రయాలు పెరగొచ్చు.. ఇక్రా అంచనా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ద్విచక్ర వాహన విక్రయాలు 6%-%9% పెరగొచ్చని రేటింగ్ సంస్థ ఇక్రా అంచనా వేసింది. స్థిరమైన రిప్లేస్‌మెంట్(పాత వాహనాన్ని మార్చి కొత్త వాహనాన్ని కొనుగోలు చేయడం), పట్టణ ప్రాంతాల్లో వినియోగ రికవరీ, సాధారణ వర్షపాతం నమోదుతో గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయాలు పెరగడం, జీఎస్‌టీ రేట్ల తగ్గింపు తదితర అంశాలు అమ్మకాల వృద్ధికి తోడ్పడతాయని రేటింగ్ సంస్థ తెలిపింది.'పరిశ్రమ అవుట్‌లుక్ ఇప్పటికి సానుకూల వైఖరి కలిగి ఉంది. స్థిరమైన డిమాండ్ ఉతమిస్తుంది. జీఎస్‌టీ రేట్ల తగ్గింపు అంశం వృద్ధి వేగవంతం కావడానికి అదనపు ప్రోత్సాహాన్నిస్తుంది' అని పేర్కొంది. పండుగ సీజన్‌కు ముందు ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మానుఫ్యాక్చరర్లు (ఓఈఎంలు) డీలర్లకు బలమైన పంపిణీ కారణంగా ఈ జూలైలో టూ వీలర్స్ హెూల్‌సేల్ అమ్మకాలు 9% వృద్ధితో 15 లక్షల యూనిట్లుగా నమోదయ్యాయి. ఇదే జూలైలో రిటైల్ అమ్మకాలు 6.5% క్షీణించాయి. పట్టణ ప్రాంతంలో డిమాండ్ స్తబ్ధత, అధిక వర్షపాతంతో గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోళ్లు తగ్గడం ఇందుకు కారణమని పేర్కొంది. ఎగుమతుల వృద్ధి సైతం కొనసాగొచ్చని తెలిపింది. రాబోయే పండుగ సీజన్ నాటికి రిటైల్ డిమాండ్ పుంజుకోవచ్చని రేటింగ్ ఏజెన్సీ చెప్పుకొచ్చింది.

# ట్రంప్ టారిఫ్‌లకు జీఎస్టీ సంస్కరణలతో పరిష్కారం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఉత్పత్తులపై విధించిన అధిక 50 శాతం సుంకాలు అమల్లోకి వచ్చాయి. దీని పట్ల ఇప్పటికే అనేక రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు టారిఫ్ భారాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు భరోసా ఇస్తున్నారు. దీపావళి నుంచి అమల్లోకి రాబోయే జీఎస్టీ సంస్కరణలు కొంత ఉపశమనం కలిగించవచ్చని ఫిచ్ సొల్యూషన్స్ కంపెనీ బీఎంఐ గురువారం ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఈ దశాబ్దం మొత్తం భారత్ ఆసియాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ఒకటిగా ఉండే అవకాశం ఉందని అభిప్రాయపడింది. అమెరికా అధిక టారిఫ్ కొన్ని రంగాలను తీవ్రంగా దెబ్బ తీసినప్పటికీ, భారత జీడీపీ 6 శాతా నికి మించి వృద్ధిని నమోదు చేయగలదు. దశాబ్దం చివరి నాటికి కొంత తగ్గి 6 శాతంగా ఉండవచ్చు. 2010-2019 మహమ్మారికి ముందు సగటు 6.5 శాతం కంటే కొంచెం తక్కువే అయినప్పటికీ, ఆసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ఒకటిగా కొనసాగలదని బీఎంఐ అంచనా వేసింది. ఇక, వచ్చే దశాబ్దంలో ఉత్పాదకత దాదాపు 5 శాతం పెరుగుతుందని, తద్వారా వృద్ధికి గణనీయమైన మద్దతు ఇస్తుందని అభిప్రాయపడింది. తాజా జీఎస్టీ సంస్కరణలు వృద్ధికి అడ్డంకిగా ఉన్న సమస్యలను పరిష్కరించగలవు. ఇప్పటివరకు ఉన్న అంచనాలే వృద్ధికి ఊతమిస్తున్నప్పుడు, దీపావళి తర్వాత మరింత దోహదపడతాయని భావిస్తున్నట్టు బీఎంఐ వివరించింది. వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) నిర్మాణంలో కీలక మార్పులు చేస్తూ కేంద్రం ఇటీవల నాలుగు శ్లాబుల(5%,12%,18%,28%) స్థానంలో 5%, 18% శ్లాబ్‌లను ప్రకటించింది. దీపావళి నుంచి ఇది అమల్లోకి రానుండగా, దీనివల్ల సరసమైన ధరలో ఉన్న కార్ల ధరలూ తగ్గుతాయని, పండుగ సీజన్ కావడంతో డిమాండ్‌కు మరింత మద్దతిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ విధానంలో వాహనాలకు సంబంధించి ఇంజిన్ సామర్థ్యం, పరిమాణం విషయంలో వర్గీకరణ సమస్యలను కొత్త రేట్ల నిర్ణయం పరిష్కరించే అవకాశం ఉందని బీఎంఐ తెలిపింది. కొత్త శ్లాబ్ రేట్లు దేశ జీడీపీకి కీలకమైన ఆర్థిక సేవలు, వాహన, సిమెంట్ రంగాలకు లాభదాయకమని ఆర్థిక నిపుణులు అంచనా కడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ప్రకటించిన ఆదాయ పన్ను



తగ్గింపునకు తోడు తాజా జీఎస్టీ సంస్కరణలతో దేశ వినియోగానికి రూ. 5.31 లక్షల కోట్ల మేర ప్రయోజనాలు లభించనున్నాయి. ఇది దేశ జీడీపీలో 1.6 శాతానికి సమానం. ఈ పరిణామాల మధ్య అమెరికా టారిఫ్ ప్రభావం తక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## నాలుగు నెలల గరిష్ఠానికి పారిశ్రామికోత్పత్తి

దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి జూలైలో 3.5 శాతంగా నమోదైంది. ఇది 4 నెలల గరిష్ఠం కావడం గమనార్హం.జూన్‌లో 1.5 శాతంగా ఉంది. గురువారం కేంద్ర గణాంకాల కార్యాలయం విడుదల చేసిన ఐఐపీ గణాంకాల ప్రకారం, తయారీ రంగంలో మెరుగైన పనితీరు కారణంగానే ఈ వృద్ధి సాధ్యమైంది. సమీక్షించిన నెలలో తయారీ రంగ ఉత్పత్తి 5.4 శాతానికి, మైనింగ్ అత్యధికంగా 7.2శాతం పెరిగింది. విద్యుదుత్పత్తి స్వల్పంగా 0.6 శాతం మాత్రమే పెరిగింది. మైనింగ్, విద్యుత్ రంగాల పనితీరు బలహీనంగానే ఉన్నప్పటికీ, ఇన్‌పుట్ ఖర్చులు, వినియోగ వస్తువులు తయారీ రంగ వృద్ధికి దోహదపడ్డాయని ఇక్రా చీఫ్ ఎకనమిస్ట్ అదితి నాయర్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్-జూలై కాలానికి సంబంధించి మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి 2.3 శాతం పెరిగింది. గతేడాది ఇదే కాలంలో ఇది 5.4 శాతంగా ఉంది. మౌలిక/ నిర్మాణ రంగ ఉత్పత్తుల్లో వృద్ధి 21 నెలల గరిష్ఠ స్థాయి 11.9 శాతానికి పెరిగింది.



సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ రంగఉత్పత్తులు ఇందుకు ఎక్కువ సహాయపడ్డాయని అదితి నాయర్ పేర్కొన్నారు. రానున్నరోజుల్లో జీఎస్టీ సంస్కరణలు వినియోగానికి మరింత మద్దతిచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధర..

బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచవ్యా ప్తంగా బలమైన ట్రెండ్ నేపథ్యంలో ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.600 పెరిగి.. తులం ధర రూ.1,00,770కి చేరుకుంది. 22క్యారెట్ల పుత్తడి ధర రూ.500 పెరిగి తులం ధర రూ.1,00,400కి చేరుకుంది. మరో వైపు వెండి రూ.3వేలు పెరిగి.. తులం ధర రూ.1,18,000కి పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లిసా కుక్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలగించడం ప్రభావం చూపిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. పెట్టుబడిదారులు సాంప్రదాయ సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గు చూపడంతో బంగారం ధరలు పెరిగాయి. ఈ నిర్ణయం సెంట్రల్ బ్యాంకు స్వతంత్రపై ఆందోళనలు రేకెత్తించింది. అలాగే, ట్రంప్ చర్యలు వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడానికి ఫెడ్ నాయకత్వంపై అదనపు ఒత్తిడిని తీసుకువచ్చారు. ఇది బంగారానికి ప్రయోజనం చేకూర్చే చర్యగా సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం 0.37 శాతం పెరిగి ఔన్స్‌కు 3,378.37 డాలర్లకు ఎగిసింది. మరోవైపు, స్పాట్ సిల్వర్ 0.21 శాతం తగ్గి ఔన్స్‌కు 38.48కి చేరుకుంది. అధ్యక్షుడు ట్రంప్ ఫెడ్ గవర్నర్ లిసా కుక్‌ను తొలగించిన తర్వాత యూఎస్‌సెంట్రల్ బ్యాంక్ స్వతంత్రపై ఆందోళనల మధ్య డాలర్ మళ్లీ బలహీనపడడంతో స్పాట్ గోల్డ్ పెరిగిందని కోటక్ సెక్యూరిటీస్‌లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపారు. సుంకాలపై అనిశ్చితి సైతం పెరుగుదలకు కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు.

## మెరుగైన షాపింగ్ కోసం కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ తీసుకొచ్చిన ఎస్‌బిఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్

ప్రభుత్వ రంగ ఎస్‌బీఐ కార్డ్, ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ప్రకటించాయి. కస్టమర్ల షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ మరింత సౌకర్యంగా ఉండేందుకు, వివిధ ప్రయోజనాలు, రివార్డులు, అనేక ఫీచర్లతో కూడిన కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును తీసుకొచ్చినట్టు వెల్లడించింది. మంగళవారం 'ఫ్లిప్‌కార్ట్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు'ను ఎస్‌బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి, ఎండీ అశ్విని కుమార్ తివారీ సమక్షంలో ప్రారంభించారు. ఇరు సంస్థలు సంయుక్తంగా తీసుకొచ్చిన ఈ కార్డు ద్వారా వినియోగదారులకు క్యాష్‌బ్యాక్‌తో పాటు అనేక ప్రయోజనాలు లభిస్తాయని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఈ కార్డును ఉపయోగించి కస్టమర్లు మింత్రాలో చేసే కొనుగోళ్లపై 7.5 శాతం క్యాష్‌బ్యాక్‌ను, ఫ్లిప్‌కర్ట్, షాప్సీ, క్లియర్‌టిప్‌లలో చేసే ఖర్చులపై 5 శాతం క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. జొమాటో, ఉబర్, నెట్‌మెడ్స్, పీవీఆర్‌లలో 4 శాతం క్యాష్‌బ్యాక్, అంతర్జాతీయ లావాదేవీల రుసుముపై 3.5 శాతం రాయితీ లభిస్తుంది. అంతేకాకుండా మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, ఫర్నీచర్, గృహెూపకరణాలు,




ట్రావెల్ బుకింగ్‌లు సహా ఫ్లిప్‌కార్ట్‌లో లభించే అనేక ఉత్పత్తులు సేవలపై రాయితీలను పొందవచ్చని పేర్కొంది.

## జొమాటోకు రూ. 40 కోట్లకు పైగా పన్ను నోటీసులు



ప్రముఖ ఫుడ్ డెలివరీ సేవల సంస్థ జొమాటోకు జీఎస్టీ అథారిటీ భారీ మొత్తంలో పన్ను నోటీసులు జారీ చేసింది. ఇటీవలే జొమాటో తన బ్రాండింగ్‌ను ఎంటర్నల్ లిమిటెడ్‌కి మార్చిన సంగతి తెలిసిందే. దీంతో ఎటర్నల్ లిమిటెడ్ పేరుమీదే వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) విభాగం మూడు పన్ను నోటీసులు ఇచ్చింది. 2017, జూలై నుంచి 2020, మార్చి మధ్య కాలంలో కంపెనీ పన్ను చెల్లింపుల విషయంలో ఔట్‌పుట్ ట్యాక్‌ను తక్కువగా చెల్లించడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించి ఉల్లంఘనలకు పాల్పడినందుకు రూ. 40 కోట్లకు పైగా పన్ను డిమాండ్ చేస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు ఎటర్నల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌కు తెలియజేసింది. బెంగళూరు జాయింట్ కమిషనర్ పేరుతో ఉత్తర్వులు ఇవ్వగా, మొత్తం పన్ను డిమాండ్‌లో రూ. 17.19 కోట్లు జీఎస్టీ, రూ. 21.42 కోట్లు వడ్డీ, రూ. 1.71 కోట్లు జరిమానా ఉన్నట్టు వివరించింది. అయితే, జీఎస్టీ అధికారులు ఇచ్చిన నోటీసులను తాము సవాలు చేస్తామని ఎటర్నల్ స్పష్టం చేసింది. న్యాయవాదుల అభిప్రాయం మేరకు అప్పీలుకు వెళ్తామని, తాము ఎలాంటి పన్ను ఉల్లంఘనలకు పాల్పడలేదని పేర్కొంది.


## ట్రంప్ టారిఫ్ ఆందోళనలు.. భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్ ఎగుమతి చేసే వస్తువులపై అమెరికా అదనపు సుంకాలు బుధవారం నుంచి అమలు కానున్నాయి. ఇప్పటికే 25శాతం సుంకాలు అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకాలు విధించగా.. బుధవారం (ఆగస్టు 27 నుంచి ) 50శాతానికి చేరనున్నాయి. ఈ క్రమంలో సుంకాల ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లు ఒకశాతానికిపైగా పడిపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,377.39 వద్ద నష్టాల్లో మొదలైంది. సుంకాల ఆందోళన నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. చివరకు 849.37 పాయింట్ల నష్టంతో 80,786.54 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 255.70 పాయింట్లు తగ్గి 24,712.05 వద్ద స్థిరపడింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 13 పైసలు తగ్గి 87.69 వద్ద ముగిసింది. మార్కెట్లు దాదాపు 1,167 షేర్లు లాభపడగా.. 2,751 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ నష్టపోగా.. ఐషర్ మోటార్స్, హెచ్‌యూఎల్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటీసీ లాభాల్లో ముగిశాయి.



ఎఫ్‌ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. పీఎస్‌యూబ్యాంక్, మెటల్,ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం ఒకటి నుంచి రెండుశాతం వరకు తగ్గాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ 1.3శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం తగ్గాయి.

## సెప్టెంబర్‌లో 10-20 శాతం ఎక్కువ రష్యా చమురు కొంటున్న భారత్



రష్యా చమురు కొంటున్నందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అధిక సుంకాలను అమలు చేశారు. అయితే, వాణిజ్య పరిస్థితుల దృష్ట్యా ఈ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గట్లేదు. తాజాగా సెప్టెంబర్ నెలలోనూ రష్యా నుంచి మరింత ఎక్కువ చమురును కొనే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నట్టు రాయిటర్స్ పేర్కొంది. ఆగస్టులో కొన్న స్థాయిలతో పోలిస్తే వచ్చే నెలలో 10-20 శాతం ఎక్కువ చమురు కొనవచ్చని తెలుస్తోంది. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల కారణంగా రష్యాలోని అనేక చమురు శుద్ధి కర్మాగారాలు దెబ్బతిన్నాయి. దానివల్ల ప్రాసెసింగ్ సామర్థ్యం తగ్గించడంతో రష్యా వద్ద ఎక్కువ చమురు అందుబాటులో ఉంది. ఈ క్రమంలోనే ఎగుమతిదారులు ముడి చమురును బ్యారెల్‌కు 2-3 డాలర్ల తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఈ కారణంగానే భారత చమురు సంస్థలు ఎక్కువ చమురును కొననున్నట్టు సమాచారం. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా నాటో దేశాలు 2022లో ఆంక్షలు విధించాయి. దాంతో సరఫరాల విషయంలో భారత్ రష్యాకు అతిపెద్ద చమురు వినియోగదారుగా మారింది. చమురు చౌకగా మారడంతో భారతీయ సంస్థలకు ఖర్చులు తగ్గాయి. అయితే, రష్యాతో భారత్ వాణిజ్యం వల్ల ఉక్రెయిన్‌తో యుద్ధానికి పరోక్ష మద్దతు లభిస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మనదేశ ఎగుమతులపై సుంకాలను 50 శాతం వరకు పెంచారు.



## హాకీ అభిమానులకు గుడ్ న్యూస్.. ఆసియా కప్ మ్యాచ్‌లకు ఫ్రీ ఎంట్రీ

హాకీ ఫ్యాన్స్‌కు భారీ గుడ్ న్యూస్.. ఆసియా కప్ మ్యాచ్‌లను స్టేడియాల్లో ఉచితంగా చూడొచ్చు. అవును.. హాకీ ఇండియా అభిమానులకు బంఫర్ ఆఫర్ ఇచ్చింది. ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 7 వరకు బిహార్‌లోని రాజ్‌గిరి హాకీ స్టేడియంలో హాకీ ఆసియా కప్‌కు జరగనుంది. ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లను ఫ్రీగా చూడొచ్చని హాకీఇండియా మంగళవారం ప్రకటించింది. హాకీ ఇండియా ప్రెసిడెంట్ దిలీప్ టిర్కీ మాట్లాడు తూ.. 'రాజ్‌గిరిలో పురుషుల హాకీ ఆసియా కప్ నిర్వహించడం భారత హాకీకి చారిత్రాత్మకమైన ఘట్టం. ఇందులో ప్రతి అభిమానిని భాగస్వామ్యం చేయాలనుకున్నాం. ఉచిత ప్రవేశం ద్వారా క్రీడలను మరింత దగ్గరికి తీసుకురావడం, కుటుంబాలు, విద్యార్థులు, యువ అథ్లెట్లు ప్రపంచ స్థాయి హాకీని చూసేలా చేయడం మా లక్ష్యం. ఇది కేవలం టోర్నమెంటే కాదు. ఇది వేడుక.'అని తెలిపారు. ఉచిత టికెట్ కోసం హాకీ ఇండియా యాప్ లేదా %WWW. Ticketgenie.in%లో నమోదు చేసుకోవాలి.పూర్తయ్యాక వర్చువల్ టికెట్ లభిస్తుంది. ఆ వర్చువల్ టికెట్‌తో స్టేడియాల్లోకి ఎంట్రీ కావొచ్చు.

## దూకుడుమీదున్న యాపిల్..

దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబైలో రిటైల్ స్టోర్ల ను తెరిచిన సంస్థ.. మూడో స్టోర్‌ను బెంగళూరు లో ఓపెన్ చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2వ తేదీన బెంగళూరులో తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ గత వారం ప్రకటించింది. పూణె లో కోరెగావ్ పార్క్ ప్రాంతంలో సెప్టెంబర్ 4న ప్రారంభించనున్నట్లు మంగళవారం ప్రకటించింది. భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోన్న యాపిల్ సంస్థ.. బెంగళూరులో భారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. బెంగళూరులో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్‌కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది.9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది.

# యూరియా కోసం పడిగాపులు?



**సిరిసిల్ల ,తెలంగాణ దిశ :** తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఖరీఫ్ ప్రారంభమైన రెండు నెలల తర్వాత వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈ తరుణంలో రైతులకు ఇప్పుడు ఎరువులు అవసరం. ప్రణాళిక ప్రకారం ఎరువులు సిద్ధంగా ఉంచాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందులో విఫలమైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కేంద్రం మాత్రం రాష్ట్రానికి అవసరానికి మించి ఎరువులు సరఫరా చేశామంటోంది. మరోవైపు రైతులు ఎరువులు అందక తల్లడిల్లుతున్నారు. అదనుకు వేయకుంటే పంట నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వనపర్తి, నల్గొండ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా, ఇతర ఎరువుల కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షిస్తున్న దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. చెప్పులు, బండరాళ్లు, పాస్ బుక్కులను లైన్లలో ఉంచి, కొందరు రైతులు రాత్రి సమయంలో నూ పడిగాపులు కాస్తున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వద్ద రైతులు ఎరువుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ, కొందరు క్యూ లైన్లలోనే పడుకునే దుస్థితి ఏర్పడింది. నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లిలో యూరియా కోసం రైతులు బారులు తీరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి సింగిల్ విండో గోదాం వద్ద చెప్పులు, బండరాళ్లను లైన్లలో ఉంచి రైతులు నిరీక్షణలో ఉన్నారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోనూ రైతులు చెప్పులు, పాస్ బుక్కులతో క్యూ కాస్తున్నారు. ఈ దృశ్యాలు రైతులు ఎదుర్కొంటున్న తీవ్రకష్టాలను స్పష్టంగా చూపిస్తున్నాయి.ఎరువుల కొరతకు పలు కారణాలు ఉన్నాయి. ముందుగా, ఎరువుల సరఫరా గొలుసులో సమన్వయ లోపం ఒక ప్రధాన సమస్య. వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, ఎరువుల డీలర్ల మధ్య సమర్థవంతమైన సమన్వయం లేకపోవడం వల్ల ఎరువులు సకాలంలో రైతులకు చేరడం లేదు. రెండోది వ్యవసాయ సీజన్ ప్రారంభంలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరగడం, కానీ సరఫరా ఆ డిమాండ్‌ను తీర్చలేకపోవడం. మూడోది కొందరు ప్రైవేటు వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. ఈ కారణాలు రైతులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఎరువుల కొరత రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. సకాలంలో ఎరువులు అందకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఇది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తుంది. గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షించడంతో సమయం, శ్రమ వృథా అవుతున్నాయి. అంతేకాక, కొరత కారణంగా ఎరువులను అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుంది, ఇది రైతుల పెట్టుబడి భారాన్ని మరింత పెంచుతోంది.తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా, రైతు బంధు వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకాలు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిని అందించడం లక్ష్యంగాపెట్టుకున్నాయి. అయితే,ఎరువుల సరఫరా వ్యవస్థలోని లోపా లు ఈ పథకాల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయి. ఎరువుల కొరత వల్ల రైతులు ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించలేకపోతు న్నారు. సమర్థవంతమైన నిర్వహణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, ఎరువుల తయారీసంస్థలు, డీలర్ల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులను స్టాక్ చేయడం అవసరం ఉంది.రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులు స్థానిక వనరులను ఉపయోగించుకోవచ్చు. ఇష్టానుసారంగా రసాయన ఎరువులు చల్లడంతో భూసారం దెబ్బతింటోందిపంటలు విషతుల్యం అవుతున్నాయి. అనేక రోగాలకు దారితీస్తున్నాయి. దీనిపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలి. ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ ఇవ్వడం, సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు.

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం



కరీంనగర్:కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల సంఘవిద్రోహవ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు. (ప్రతి మండపంలో కనీసం ఒక్క కెమెరా) తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనరేట్ తరపున 50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలుచేయనున్నామని, వాటిని ముఖ్యకూడళ్లు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయను న్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరి బోనస్ ఎప్పుడు..?

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో 345 కొ నుగోలు కేంద్రాల నుంచి 1,97,590.920 (దొడ్డు 1,90,665.120, సన్న రకం 6,925.800) మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 34,004 మంది రైతుల నుంచి పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. వీటికిగాను రైతుల అకౌంట్లలో 54,76,57,616 రూపాయలు జమ చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ రూ. 500 ప్రకటించింది. కానీ ఈ సీజన్ గడిచినా బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లలో జమ కాలేదు. రబీ సీజన్‌లో జిల్లాలోని 34,004 మం ది రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. ఇందులో 1041 మంది రైతులు రబీలో కూడా సన్నా లు సాగు చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు కామన్ రకానికి రూ. 2,300, 'ఏ' గ్రేడ్ రకానికి రూ. 2,320 మద్దతు ధర ప్రకటించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించి వానాకాలం సీజన్ లో అందజేసింది. కానీ రబీలో మాత్రం సీజన్ ముగిసి రెండు నెలలు దాటవస్తున్నా ఇంత వరకు దానీ ఊసే లేదు. జిల్లాలో 1041 మంది రైతులు సన్నాలు సాగు చేశారు. కొనుగోలు కేంద్రాలకు 69,258 క్వింటాళ్ల సన్న ధాన్యం విక్రయించి వారికి రావాల్సిన 3,46,29,000 రూపాయల కోసం ఎదురు చూస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు జిల్లాలోని నాలుగు ఏజన్సీల ద్వారా జరిపారు. రైతులు బోనస్ కోసం ఆయా ఏజెన్సీల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వడ్లు సొసైటీ సెంటర్‌లో అమ్మి రెండు నెలలు దా టింది. ఇంత వరకు బోనస్ డబ్బులు అకౌంట్‌లో పడటం లేదు. 12 ఎకరా లు కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తే మొదట్ల గాలి దుమారం, వర్షాల వల్ల పంట బాగా నష్ట పోయిన. దిగుబడి తగ్గింది. సన్నాలకు ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ అయినా వస్తే తొందగానే వస్తే ఎంతో కొంత ఉపయోగపడుతుందనుకుంటే కండ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోంది. ఇప్పటికైనా మా గోసను చూసి బోనస్ (రూ. 1,28,400) డబ్బులు అకౌంటులో జమ చేయుండ్రి... పెట్టుబడికి కష్టమవుతుంది...

# ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు బంద్..!?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పేద ప్రజల ఆరోగ్యానికి అ ండగా నిలిచే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు నిలిపివేయబోతున్నారని సమాచారం. దీనికి కారణం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడమే.జనవరిలో బకాయిల చెల్లింపు గురించి ప్రభుత్వం హామీ ఇచ్చినా.. అది మాత్రంఅమల్లోకి రాలేదు. దీని వల్ల ఆస్పత్రులపై ఆర్థికభారం పడుతుందని.. అందుకే సమస్య పరిష్కారం కోసం ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయబోతున్నట్లు ప్రకటించారు సమాజంలో అతిఖరీదైంది ఏంటంటే నాణ్యమైన వైద్యం పొందడం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వసత కొరత కారణంగా చాలా మంది ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లడానికే మొగ్గు చూపుతారు. అక్కడకు వెళ్లామంటే ఆస్తులు అమ్ముకుని అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇక కాంగ్రెస్ సర్కార్ ఆరోగ్రశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. మరి పేదవారి పాలిట సంజీవనిలా ఉపయోగపడే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయని సమాచారం. ఆ వివరాలు..పేదలకు ప్రైవేటు, కార్పొరేటుఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీ సేవలు బంద్ కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. ఇందుకు కారణం ఆరోగ్యశ్రీబకాయిలు పేరుకుపోవడం. ప్రభుత్వం సకాలంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడతో.. తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్‌ఏ) ఈ నిర్ణయం తీసుకుంది. బకాయిల పెండింగ్ అంశం గురించి గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని సీరియస్‌గా పట్టించుకోలేదు. దీంతో ఆగస్టు 31 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు. .రాష్ట్రంలోని ప్రైవేటు



ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిచిపోనున్నాయి. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్స్‌కు కూడా ఈ నిలిపివేత వర్తించనుందని తెలుస్తోంది.

ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం వల్లనే ఈనిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని టీఏఎన్‌హెచ్‌ఏ తెలిపింది. ఆస్పత్రులపై ఆర్థిక భారం పెరగడం కూడా ఈ నిర్ణయానికి ఒక కారణమని అంటున్నారు.గతంలోనే అనగా ఈ ఏడాది జనవరిలోనే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది.చర్చల అనంతరం దీన్ని కొనసాగించేందుకు ఆసుపత్రులు ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులు చేశాయి. ఆ సమయంలో రూ.1,300-1,400 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదు.

అందుకే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు టీఏఎన్‌హెచ్‌ఏ తెలిపింది. ఈమేరకు ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్‌హెచ్‌ఏ లేఖ రాసింది.ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. చిన్న ఆసుపత్రులు మూతపడే పరిస్థితికి వచ్చాయని టీఏఎన్‌హెచ్‌ఏ అధ్యక్షుడు వడ్డిరాజు రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుతవం 4-5 నెలల్లో బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్యాకేజీలను కూడా సవరిస్తామని తెలిపింది. కానీ ఆరు నెలలు గడిచినా వీటిని అమలు చేయలేదని తెలిపారు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాలసి వచ్చిందని తెలిపారు

# డుమ్మా కొడితే ఊరుకునేది లేదు..

## విద్యార్థిని బైక్‌పై స్కూల్‌కు తీసుకెళ్లిన ఉపాధ్యాయుడు

**నర్సాపూర్,తెలంగాణ దిశ :** పిల్లలు పాఠశాలకు రాకపోతేనే.. వాళ్లు చదవకపోతేనే..మాకు మాత్రం నెల తిరిగేలోపు జీతాలు వస్తున్నాయి కదా అని అనుకునే ఉపాధ్యాఉలు ఉన్న ఈ రోజుల్లో.. బడికి రాని పిల్లల భరతం పడితూ వారిని చదువులమ్మ ఒడిలోకి చేర్చుతూ మిగతా పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు. స్కూల్‌కి డుమ్మా కొట్టే విద్యార్థుల పట్ల సింహస్వప్నంగా మారుతూ వారిని మంచి దారిలో నడిపిస్తున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులపట్ల ఎనలేని శ్రద్ధనుచూపిస్తూ గ్రామస్తుల నుండి ప్రశంసలను అందుకుంటున్నారు. పాఠశాలకు రాకుండా గ్రామంలో తిరుగుతున్న విద్యార్థులను గుర్తించిప్రత్యేకంగా వాళ్ల ఇంటికి వెళ్లి విద్యార్థులను బడికి తీసుకుస్తున్నారు. అలాగే విద్యార్థులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రు లకు



అవగాహన కల్పిస్తున్నారు. డుమ్మాలు కొడుతున్న విద్యార్థులను పాఠశాలలకు తీసుకొని పోయి చదువుకుంటే ఎలాంటి లాభాలు కలుగుతాయో వారికి అవగాహన కల్పిస్తూ చదువు పట్ల ఆసక్తిని పెంచుతున్నారు. ఇదే పాఠశాల మాదిరిగా మిగతా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహిస్తే వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని పలువురు భావిస్తున్నారు.



## పదివేల రూపాయలు ప్రభుత్వపరంగా అందజేత

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో 10000 రూపాయలను పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ఎంపీడీవో గంగాల లలిత అందజేశారు. రొంపిగుంట గ్రామపంచాయతీ లో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్న పులిపాక శంకర్ అనే పారిశుధ్య కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. కృతని కుటుంబానికి ప్రభుత్వపరంగా వచ్చే పదివేల రూపాయలను ఎంపీడీవో లలిత మృతదేహానికి నివాళులర్పించి మృతుని భార్య లతకు పదివేల రూపాయల నగదును దహన సంస్కారాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ముల్కూరి తిరుపతి ప్రవళిక తో పాటు నాయకులు పులిపాక రాయలింగు తదితరులు ఉన్నారు.

# జూబ్లీ ఎన్నికలు లిట్మస్ టెస్ట్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గెలిచి హైదరాబాద్ నగరంలో పార్టీ ఎమ్మెల్యే ఉండేలా ప్లాన్ చేసింది. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటు కూడా రాలేదు. అయితే తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం సీటు గెలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఫోకస్ పెట్టింది. ఉప ఎన్నికల్లో గెలిచి గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతు న్నారన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతుంది. అందుకే జూబ్లీ హిల్స్ ఎన్నికలలో నేడు గాంధీ భవన్ లో జరిగిన రాజకీయ వ్యవహారా ల కమిటీ లో కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది.... జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఈ ఎన్నికలో గెలిస్తే మంత్రి పదవి దక్కుతుందన్న భావన ఎక్కువగా కలగడంతో ఎక్కువ మంది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడా నికి ఉత్సాహం చూపుతున్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం సినిమా ఇండ్రస్ట్రీకి చేస్తున్న ప్రయోజనాలు, గద్దర్ అవార్డులు, కార్మికు లు సమ్మెను పరిష్కరించడం వల్ల తమకు అక్కడ ఓట్లు పడతాయని భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు ఖాయమని భావించి పోటీకి సిద్ధమవుతున్నారు గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పటికే బయట నియోజకవర్గాల నుంచి వచ్చి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని వచ్చిన నేతలకు టిక్కెట్ దక్కదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడంతో లోకల్స్ కే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్ హస్తిన స్థాయిలో తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు అవకాశాలు ఎక్కువ అని అయితే సర్వే చేయించిన తర్వాత అభ్యర్థిని ఖరారు చేసేందుకు అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు అక్కడ తరచూపర్యటిస్తుండటం చేయాలని సమావేశం నిర్ణయించే అవకాశముంది.

# ఓ వైపు ఆకలి చావులు.. మరోవైపు





**- బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న పాలస్తీనియన్లు**
**- కొనసాగుతున్న ఇజ్రాయిల్ మారణకాండ**

గాజాస్ట్రిప్ : ఓవైపు ఆకలి చావులు.. మరోవైపు భీకర దాడులు. గాజా స్ట్రిప్‌లో అనునిత్యం కన్పిస్తున్న దృశ్యాలివి. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఆకలిలో విలవిలలాడిపోతుంటే మరోవైపు ఇజ్రాయిల్ సైనికులు ఏ మాత్రం కనికరం చూపకుండా అమానుషంగా దాడులు చేస్తూనే ఉన్నారు. సహాయ పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరిన అన్నార్తులు, సామాన్య ప్రజలను కూడా వదలడం లేదు. గాజాను బలవంతంగా ఖాళీ చేయించడమే ఇజ్రాయిల్ ఉద్దేశం. అదే జరిగితే పది లక్షల మంది నిరాశ్రయులవుతారు. వేలాదిమంది ప్రజలు ఇప్పటికే ప్రాణభయంతో పరుగులు తీస్తున్నారు. నగర శివారులో జనసమ్మర్దం అధికంగా ఉండే సబ్రా, తుఫా వంటి ప్రాంతాలు బాంబుల మోతతో దద్దరిల్లిపోతున్నాయి. గాజా నగరంలో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని సైతం బహిష్కరించాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోంది. 2023 అక్టోబరులో ఇజ్రాయిల్ దాడులు మొదలైనప్పటి నుంచి నేటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 62,686కు చేరింది. 1,57,951 మంది గాయాల పాలయ్యారు. గత నెల రోజులుగా ఇజ్రాయిల్ ముమ్మరంగా దాడులు చేస్తోంది. మృతులు, క్షతగాత్రుల్లో అత్యధికులు చిన్నారులు, మహిళలేనని స్వచ్ఛంధ సంస్థలు అంచనా వేస్తున్నాయి. నెట్‌జారిమ్ కారిడర్ ప్రాంతంలో ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడుల్లో మరో నలుగురు ప్రాణాలు కోల్పో యారు. గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) నిర్వహిస్తున్న సహాయ పంపిణీ కేంద్రం వద్ద వేచిచూస్తున్న పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

గాజా ప్రజలకు కాళరాత్రులే: గాజా ప్రజలు భయంతో నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోంది. ఇజ్రాయిల్ సైన్యం దాడులతో నిరంతరాయంగా పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. గాయాల పాలైన వారితో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. పేలుళ్ల ధాటికి గాలిలో దట్టమైన పొగ వ్యాపిస్తోంది. ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. చాలా మంది ఊపిరి అందక బాధపడుతున్నారు.

ఆకలికి తాళలేక ఇప్పటి వరకూ 289 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా స్ట్రిప్‌లోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మునిర్ అల్-బర్ష్ తెలిపారు. వీరిలో 115 మంది చిన్నారులే. గత 24 గంటల్లో 64 మృతదేహాలను ఆస్పత్రులకు తీసుకొచ్చారు. అనా రోగ్యాల బారిన పడిన వారికి వైద్య సేవలు కూడా అందడం లేదు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు కూడా ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. నవజాత శిశువులు, చంటిపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కళ్ల ఎదుటే ప్రాణాలు విడుస్తున్న చిన్నారులు: గర్భిణులకు అవసరమైన పోషకాహారం లభించకపోవడంతో వారికి పుట్టిన పిల్లలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆకలికి తాళలేక చిన్నా రులు కళ్ల ఎదుటే ప్రాణాలు విడుస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో తల్లిదండ్రులు ఉండిపోతున్నారు. నగరంలోని సహాయ గిడ్డంగులు ఖాళీగా దర్శనమిస్తున్నా యి. ఇజ్రాయిల్ ఆంక్షల కారణంగా ఆహారం, మందులు, ఇతర అత్యవసర సామగ్రి సరఫరాలు నిలిచిపోయాయి.

వివిధ దేశాల్లో నిరసనలు: గాజా నగరంలో ఇజ్రాయిల్ సృష్టించిన క్షామాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. గాజాలో మారణహోమాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆస్ట్రేలియాలోని 20 నగరాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. బ్రిస్బేన్‌లో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న వేలాది ప్రజలు గాజాలోని అన్నార్తులకు తక్షణమే సాయం అందించాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని నినాదాలు చేశారు. ఇజ్రాయిల్‌లో కూడా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. యుద్ధాన్ని ఆపాలంటూ టెల్ అవీవ్‌లో వేలాదిమంది ర్యాలీ తీశారు. అనేక యూరోపియన్ నగరాలలో కూడా ఇజ్రాయిల్ చర్యలను నిరసిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు.

# ఆగని ఎమ్మెల్యేల తప్పిదాలు?

**తనంతపురం,తెలంగాణ దిశ:** కూటమి ప్రభుత్వం ఏర్పాట యిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు. వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు. అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్‌లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మె ల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్ధాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

## పాఠశాలల్లో క్రీడా పండుగ.. క్రీడాజ్యోతితో పరుగులు తీసిన మంత్రి

**మక్తల్,తెలంగాణ దిశ:** ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించు కుని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలోఉదయం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) క్రీడా పోటీల నిర్వహణకు 2 కే రన్లో క్రీడాజ్యోతిని చేత పట్టుకుని మంత్రి వాకిటి శ్రీహరి విద్యార్థులతో పాటు పరిగెత్తారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీ ప్రకటించిన నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నుంచి జిల్లాలకు వచ్చిన ఆదేశాల ప్రకారం డీఈవోల ఆధ్వర్యంలో ఎసిఎఫ్ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల నిర్వహణకు సమాయత్తమయ్యారు. మొదటగా నెల చివరి వరకు మండల స్థాయి వరకు ఖోఖో, కబడ్డీ క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. తర్వాత బాస్కెట్బాల్, అథ్లె టిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్, హ్యాండ్బాల్, హాకీ, క్రి కెట్, సాఫ్ట్బాల్, యోగా, ఆర్చరీ, బాక్సింగ్, నెట్బాల్, రగ్బీ, చెస్, తైక్వాండో, కరాటే, జూడో క్రీడా అంశాల్లో, సెప్టెంబర్ రెండో వారంలో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఆయా క్రీడా అంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. కళాశాల స్థాయిలో ఎసీఎఫ్ అండర్-19 ఉమ్మడి జిల్లా క్రీడా ఎంపికలు సెప్టెంబర్లో నిర్వహిస్తారని ఆయన అన్నారు. వారికి భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగాల్లో క్రీడా కోటా దక్కనుందన్నారు. అందుకు ప్రతి విద్యార్థిలో క్రీడా స్ఫూర్తి రావాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు

కమాన్ పూర్: ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు జంగేటి రాములు పార్థివదేహాన్ని నివాళులర్పించారు. ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో ఐకెపి బుక్ కీపర్ జంగిటి తిరుపతి వాళ్ల తండ్రి,కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు జంగిటి రాములు మృతి చెందగా వారి పార్థివదేహానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్యలు పూలమాల వేసి ఘన నివాళులుఅర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడంజరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట పోతారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీలు బండ సమ్మయ్య,నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు చెల్కల ఓదెలు,కోటగిరి శ్రీశైలం,నర్ర రాజేష్,చెల్కల నరేందర్,కిషన్,నెత్తెట్ల శ్రావణ్,రమేష్,ఇట్టం గట్టయ్య, బత్తుల మల్లయ్య తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు



## విశాఖ చుట్టూ టౌన్ షిప్స్



విశాఖపట్టణం,తెలంగాణ దిశ : ప్రభుత్వం సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా నగరీకరణ పై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలు మరింతగా విస్తరించాలని భావిస్తోంది. నగరాల చుట్టూ కొత్తగా థీమ్ బేస్డ్ పట్టణాలు, టౌన్ షిప్ లు, సిటీస్ నిర్మించాలన్న ఆలోచన చేస్తోంది. నగర జనాభా పెరుగుతున్న దృష్ట్యా.. వారి అవసరాలకు అనుగుణంగా ముందే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే నీతి ఆయోగ్ విశాఖను ప్రత్యేక గ్రోత్ సిటీగా గుర్తించింది. నగరానికి అనుసంధానంగా పట్టణాలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దాదాపు 1000 ఎకరాల్లో భూమిని సేకరించనుంది. ఈ విధానాన్ని ఇతర నగరాల్లో కూడా అమలు చేయనున్నారు. విశాఖ నగరం చుట్టూ కొత్త తరహా పట్టణాలు రాబోతున్నాయి. అనకాపల్లి తో పాటు విజయనగరం ప్రాంతాల్లో థీం బేస్డ్ పట్టణాలను, సిటీలను, టౌన్ షిప్ లను అభివృద్ధి చేయనున్నారు. ఐటి, వైద్యం, పర్యాటక రంగం వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ సంస్థలను ఆశ్రయిస్తారు. ప్రస్తుతం విశాఖ జనాభా 21 లక్షలకు దాటింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త పట్టణాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. విశాఖ పరిసర ప్రాంతాల్లో.. విజయనగరం తోపాటు అనకాపల్లి జిల్లాలు ఉన్నాయి. అక్కడ దాదాపు1000 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించారు. భూ సమీకరణ పథకం ద్వారా ప్రైవేటుభూములను సమీకరిస్తారు. భూమియజమానులకు నష్టపరి హారం అందిస్తారు. అయితే ఇలా గుర్తించిన భూముల్లో ఐటి,పర్యాట కం,వైద్యం,వినోదం, వాణిజ్యం, పరిశ్రమలు వంటి విభిన్న రంగాల్లో అభివృద్ధి చేస్తారు. ప్రైవేటు సంస్థలు పెట్టుబ డులు పెట్టడానికి ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోంది. తద్వారా స్థానికు లకు సైతం ఉద్యోగాలులభిస్తాయి. ఎప్పటికీ నీతి ఆయోగ్ సిఫార్సులలో విశాఖ కుచోటు దక్కింది. గ్రోత్ సిటీగా గుర్తింపు సాధించింది. అయితే ఇటువంటి నగరాలలో అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కోట్లు కేటాయించింది. దీని ద్వారా థీమ్ ఆధారిత నగర నిర్మాణాలు సులువు అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

# పూరీ క్షేత్రం పేరిట నకిలీ వెబ్‌సైట్ దోపిడీ!



పూరీ: ఒడిశాలోని ప్రముఖ పూరీ జగన్నాథ ఆలయంలో ఆన్‌లైన్ పూజల పేరిట భక్తులను మోసం చేస్తున్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను పోలీసులు గుర్తించారు. శ్రీక్షేత్రంలో ప్రత్యేక పూజలు, దర్శనం, నైవేద్య సమర్పణ తదితర సేవలు అందిస్తామంటూ తప్పుడు ప్రకటనలతో ఆ వెబ్‌సైట్ రూ.వేలల్లో దోపిడికి పాల్పడుతోందని పూరీ ఎస్పీ ప్రతీక్ సింగ్ తెలిపారు. ఈ వ్యవహారం గుట్టు రట్టు కావడంతో.. సైబర్ బృందాన్ని అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. ఆ వెబ్‌సైట్‌నుబ్లాక్ చేసి, కేసుదర్యాప్తునకు చర్యలుతీసుకుంటున్నట్లు చెప్పారు. "జగన్నాథుని దర్శనం, ప్రత్యేక పూజలు తదితర సేవలు అందిస్తామంటూ తప్పుడు ప్రకటనలు ఇచ్చే నకిలీ వెబ్‌సైట్‌లకు భక్తులు దూరంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితులు కావొద్దు. ఆలయ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే ఛానెళ్ల ద్వారా సేవలను ధ్రువీకరించుకోవాలి. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో హోటళ్లను బుక్ చేసుకునే సమయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం.

# బదిలీల్లో కులం రంగులు..?

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ:** శ్రీకాకుళం జిల్లాలో వివాదాస్పదమైన ఓ కేజీబీవీ ప్రిన్సిపాల్ బదిలీ కొత్త మలుపు తిరిగింది. జిల్లాలో ఎప్పటి నుంచి నలుగుతున్న కళింగ వర్సెస్ వెలమ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ బదిలీ వ్యవహారంపై స్పందించిన దువ్వాడ శ్రీనివాస్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. కళింగ నాయకులను తొక్కేస్తున్నారని ఆరోపించారు. ఇది జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం ప్రశాంతంతకు మారు పేరు. అక్కడ రాజకీయం కూడా అంతే కూల్‌గా ఉంటుంది. వివాదాలు పెద్దగా ఉండవు. కానీ ఈ మధ్య కాలంలో అమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. లోలుగు కేజీబీవీలో పని చేస్తున్న ప్రిన్సిపాల్ బదిలీ ఆయన మెడకు చుట్టుకుంది. ఆమెను కంచిలి కేజీబీవీకి బదిలీ చేయడంతో వివాదం రాజుకుంది. తనపై కక్ష పూరితంగా ఎమ్మెల్యే సిఫార్సుతోనే తనను బదిలీ చేశారని ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోపించారు. అంతే కాకుండా ఆమె ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. సౌమ్య ఆత్మహత్యాయత్నంతో వివాదం రాజకీయ రంగు పులుముకుంది. వైసీపీ దీన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కూన రవికుమార్‌ను టార్గెట్ చేసింది. అధికారంలో ఉన్నామనే అహంకారంతో విచ్చలవిడిగా ఉద్యోగులపై కక్షసాధింపులకు దిగుతున్నారని వైసీపీ అనుకూల మీడియా స్టోరీలు ప్రచురించింది. ఇప్పటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా లేని ధర్మాన కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారు. కట్ చేస్తే సీన్‌లోకి వైసీపీ బహిష్కృత నేత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వచ్చారు. కూన రవికుమార్‌కు ఆయన మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అలాంటి బదిలీల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉండే ఎవరైనా ఉద్యోగాల్లో చేరుతారని చెప్పుకొచ్చారు. కానీ సౌమ్య విషయంలో రాద్ధాంతం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని చెప్పుకొచ్చారు. అటు కింజరాపు, ఇటు ధర్మాన ఫ్యామిలీపై దువ్వాడ శ్రీనివాస్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. "జిల్లాలో వారం రోజులుగా ఒక ట్రాన్స్‌ఫర్ చర్చనీయాంశంగా మారింది. ఒక ట్రాన్స్‌ఫర్ కోసం ఇంత రచ్చ జరగడం ఎప్పుడూ చూడలేదు. కలెక్టర్ చేసిన ట్రాన్స్‌ఫర్‌పై ఎందుకు రచ్చ జరుగుతోంది. ట్రాన్స్‌ఫర్ సహజమే కదా. మరి ఇది ఎందుకు పొలిటికల్ వార్‌లా మారింది. కులాల ప్రస్తావన ఎందుకు వచ్చింది. దాడులు ఎందుకు జరుగుతున్నాయి? తటస్థ ఎమ్మెల్సీగా పరిశీలిస్తే చాలా విషయాలు వెలుగు చూశాయి. జిల్లావ్యాప్తంగా ఒక కులంపై దాడులు జరుగుతున్నాయి. టెక్కలి నియోజకవర్గంలో మరింత ఎక్కువగా ఉంది. అటెండర్ నుంచి ఆర్డీవో వరకు ఒక కులం వాళ్లే ఉన్నారు. అది మంత్రి కులానికి చెందిన వారు. మిగతా కులాలపై వేధింపులు సర్వసాధారణమైపో యాయి. నియంత్రుత్వపాలన సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. " అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళింగ కులానికి చెందిన నాయకులు ఎదుగుదల చూడలే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు దువ్వాడ శ్రీనివాస్. మంత్రి అచ్చెన్న చెప్పిన వెంటనే కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారని ఆరోపించారు. అచెన్న బాధితుడైన అధికారిని మాత్రం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నిం చారు. ఆయన ఏమన్నారంటే" మంత్రి అచ్చెన్న నిర్వాకం అందరికీ తెలిసిందే. వ్యవసాయ పనిముట్లు ఇచ్చే కంపెనీలతో డైరెక్ట్ మీటింగ్ పెట్టమని పేషీలో ఉన్న రాజమోహన్‌పై ఒత్తిడి తెచ్చారు. అది ఆయన చేయలేక ఒత్తిడి భరించలేక లెటర్ సెలవుపై వెళ్లిపోయారు. దీనిపై కృష్ణదాస్ ఏం చేస్తున్నారు. ఆయన్ని ఎందుకు పరామర్శించలేదు. అచ్చెన్న చెప్పాడని సౌమ్యను పరామర్శించారు. రాజమోహన్ అనుభవించింది మానసిక ఒత్తిడి కాదా... మంత్రి అచ్చెన్నపై విమర్శలు చేయరా. ఎందుకు ఒకే కులాన్ని టార్గెట్ చేస్తున్నారు." కులాన్ని టార్గెట్ చేస్తున్నారని తమ బుర్రల్లోకి వెళ్తే మాత్రం గేమ్ స్టార్ట్ చేస్తామని ధర్మాన, అచ్చెన్నకు వార్నింగ్ ఇచ్చారు దువ్వాడ. "ఎవడిపై రౌడీయిజం చేయాలని అనుకుంటున్నారు. ఇదే జరిగితే అది మా బుర్రల్లోకి ఎక్కింది అంటే మాత్రం కచ్చితంగా ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్, అచ్చెన్నకు వార్నింగ్ ఇస్తున్నాను. మేం గేమ్ స్టార్ట్ చేస్తాం. మరో ఉద్యమం ప్రారంభమవుతుంది. జాతికి నష్టం జరుగుతుంటే కచ్చితంగా నేను నిలబడతాను. ఆ జాతితోపాటు మిగతా కులాలను అన్నింటినీ ఏకం చేస్తాం. ప్రాణత్యాగాలు చేయడానికైనా సిద్ధం. కొందరు చీడపురుగులను వాడుకొని కులంలో చిచ్చు రేపాలని చూస్తారు. వారిని కూడా టార్గెట్ చేస్తాం. కళింగ జాగృతి కోసం ముందడుగు వేస్తాం. కళింగ కులస్తుడిని కాబట్టే వైసీపీ నుంచి తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు దువ్వాడ. తాను ఉన్నన్ని రోజులు వారికి మునుగడ ఉండదనే ఈ చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అయినా తాను వెనక్కి తగ్గబోనని అన్నారు. "నేను కళింగ కులానికి చెందిన వాడినని సస్పెండ్ చేశారు. స్పీడ్‌గా ఉంటానని సస్పెండ్ చేశారు. నేను ఉంటే వారి ఉనికి ఉండదని సస్పెండ్ చేశారు. నన్ను ఎదుర్కోని దమ్ము లేక సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేస్తే హైదరాబాద్ వెళ్లి బట్టలు మడత పెట్టుకుంటానని అనుకున్నారు. కానీ రాజకీయాలలో మడతేయడానికి వచ్చాను. కులాన్ని వాడుకోవాలనుకుంటే ఎప్పుడో వాడుకునే వాడిని. ఇప్పుడు మాత్రం అన్ని కులాలను వాడుకుంటాను. అన్ని కులాలకు నాయకత్వం వహిస్తాను. కళింగ కులానికి అన్యాయం జరగడంతో ఇతర కులాలు కూడా నష్టపోతున్నాయి. అన్ని కులాలకు బాసటా ఉంటూ ముందు ఉండి నడిపిస్తాం. " అని అన్నారు.

# సినిమా..

## 95 శాతం ఒరిజినల్.. చిరంజీవి సినిమాపై హైప్ పెంచేస్తున్న అనిల్ రావిపూడి



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర ప్రసాద్‌గారు సినిమాతో అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతున్న ఈ సినిమాలో వినోదం ఏ రేంజ్‌లో ఉండబోతుందో ఫస్ట్ గ్లింప్స్‌తోనే హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్ అనిల్ రావిపూడి. కాగా గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. సాధారణంగా సీనియర్ హీరోలను సిల్వర్ స్క్రీన్‌పై స్లిమ్‌గా చూపించేందుకు కొన్ని సందర్భాల్లో వీఎఫ్ఎక్స్ వాడుతుంటారని తెలిసిందే. ఈ సినిమాలో మాత్రం అలాంటిదేమి వినియోగించలేదు. మన శంకర ప్రసాద్‌గారు గ్లింప్స్‌లో మీరు చూస్తున్న చిరంజీవి విజువల్స్ 95 శాతం ఒరిజినల్‌వేనని.. చిరంజీవి సార్ ఇలా స్లిమ్, సూపర్ యాక్టివ్‌గా కనిపించేందుకు చాలా కష్టపడ్డారని చెప్పుకొచ్చాడు అనిల్ రావిపూడి. చిరంజీవిని సూట్ లాంటి క్లాసీ దుస్తుల్లో ఉండటమంటే తనకు చాలా ఇష్టమన్నాడు అనిల్ రావిపూడి. ఇది కేవలం శాంపిల్ మాత్రమే..

మీ అందరికీ ఇంకా స్టఫ్ రెడీ అవుతోంది. తాజా లుక్ విషయంలో క్రెడిట్ కేవలం చిరంజీ వికే ఇస్తానన్నాడు అనిల్ రావిపూడి. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల- విష్ణు ప్రసాద్ హెూం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కి స్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్,బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తునాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండ గా.. విడుదల తేదీపై క్లారిటరావాల్సిఉంది. చిరంజీవి బింబిసార ఫేంమల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తోన్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో త్రిష ఫీమే లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## ఇకపై సింగిల్ గానే..!

సీనియర్ నటి మనీషా కోయిరాలా జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. బాలీవుడ్ సినిమాల్లో తనదైన ముద్ర వేసిన నటి. ఒకే ఒక్కడు, క్రిమినల్‌లాంటి చిత్రాలతో తెలుగు లోనూ అంతే ఫేమస్ అయ్యారు. ఇలా సంచలనమైన మనీషా జీవితం ఒక్క సారిగా కుదుపులకు లోనైంది. మహమ్మారి క్యాన్సర్ బారిన పడటం తిరిగి కోలుకోవడం తెలిసిందే. వ్యక్తిగత జీవితంలోనూ మనీషా ఎన్నో సవాళ్లను ఎదుర్కున్నారు. నటిగా ఫాంలో ఉన్న సమయంలో రిలేషన్స్ షిప్స్ విషయం లోనూ మనీషా పేరు అంతే హైలైట్ అయింది. నానా పటేకర్ తో కలిసి అగ్ని సాక్షి సినిమా చేస్తోన్న సమయంలో అతడితో ప్రేమలో పడిందన్నది ఓ సంచలనం. దీంతో పెళ్లైన నానా పటేకర్ తో ప్రేమాయణం ఏంటని తీవ్ర విమర్శలు ఎదుర్కున్నారు. అటుపై సౌదాగర్ సినిమాలో నటించిన వివేక్ ముష్రాన్ తోనూ సంబంధం ఉందని ప్రచారం జరిగింది. వాళ్లిద్దరి అనంతరం మార్కెట్ సినిమా సమయంలో ఆర్యన్ వేద్ తోనూ రిలేషన్ షిప్ లో ఉందని అప్పటి బాలీ వుడ్ మీడియా కోడై కూసింది. హుస్సేన్ బాబాయ్ గా పేరొందిన డీజే హుస్సేన్, నేపాల్ లోని ఆస్ట్రేలియా అంబా సిడర్ క్రిస్పిన్ కొనరాయ్, లండన్ వ్యాపారి సిసిల్ అంథోనీ, అమెరికన్ స్పోర్ట్స్ కౌన్సిలర్ క్రిస్టోఫర్ డోరిస్ లాంటి పేర్లు నేపాలీ బ్యూటీ ప్రయాణంలో తెరపైకి వచ్చిన పేర్లు. ఇవన్నీ ముగిసిన అనంతరం 2010 లో సామ్రాట్ దహాయ్ తో వివాహం అంతే సంచలనం. ఆ బంధం కూడా ఎంతో కాలం నిలువ లేదు. పెళ్లైన రెండేళ్లకే విడిపోయారు. అటుపై క్యాన్సర్ బారిన పడటం తిరిగి కోలుకోవడం తెలిసిందే. ఈ మొత్తం ప్రయాణంలో సరైన జీవితం కానిది ఏది?అంటే రిలేషన్ షిప్స్ లో ఉన్నది గానే మనీషా కోయి రాలా పేర్కొంది. రిలేషన్ షిప్స్ కారణంగా చాలా సమయం వృద్ధా చేసుకు న్నానని తెలిపింది. వ్యక్తిగత...వృత్తిగత జీవితాలపై ఆ



ప్రభావం పడిందన్నారు. ప్రస్తుతం సింగిల్‌గా ఉన్నా నని..ఇదే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అప్పుడప్పుడు ఒంటరి అన్న భావన కలిగినా? ఆ ఆలోచన నుంచి బయటకు వస్తే ఇదే ఉత్తమమైన జీవితంగా పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో ఓ బ్యాడ్ ఫేజ్ ఉంటుందని...తన జీవితంలో రిలేషన్ షిప్స్ సహా అనారోగ్య కారణాలుగా తల్లికిం దులైందని తెలిపారు.

## నేను వేరే పెళ్లి చేసుకోవాలని అనుకున్నా..!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా సత్తా చాటింది. పవన్ కళ్యాణ్ నుండి విడిపోయిన తర్వాత రేణూ తన పిల్లలని చూసుకుంటూ కాలంగ గడుపుతుంది. ఈ మధ్య టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ కాకపోవడంతో సైలెంట్ అయింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణూ దేశాయ్ అప్పుడప్పుడు పలు ఇంట్రెస్టింగ్ విషయాలని షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంటుంది. పవన్ నుండి విడిపోయాక రేణూ దేశాయ్ మళ్లీ పెళ్లి చేసుకోలేదు. అప్పట్లో తాను ఎవరినో పెళ్లి చేసుకుంటుందని, ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయి ఒదని వార్తలు వచ్చాయి.తాజాగా తన రిలేషన్ గురించి మాట్లాడుతూ.. అప్పట్లో నేను అరేంజ్డ్ నిశ్చితార్థం చేసుకోవాలి, వేరే రిలేషన్ షిప్‌లోకి వెళ్లాలి అని అనుకున్నాను. అయితే పెళ్లి చేసుకుంటే పిల్లలకి సరైన న్యాయం చేయలేనేమో అని ఆగాను. ఇప్పుడు పిల్లలు ఎదుగుతున్నారు. నేను వేరే జీవితం మొదలు పెడితే వారికి పూర్తి సమయం కేటాయించలేను. అందుకే వేరే రిలేషన్‌లోకి వెళ్లలేదు.ఆద్యకి 18 ఏళ్ళు దాటాక తనంతట తాను అన్ని పనులు చేసుకునే స్థాయికి వచ్చాక, తాను బిజీ అయ్యాక పెళ్లి గురించి ఆలోచిస్తానంటూ రేణూ కామెంట్ చేసింది. అంటే భవిష్యత్తులో రేణు దేశాయ్ రెండో పెళ్లి చేసుకొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ఇక అకీరా నందన్ వెండితెర ఎంట్రీ గురించి కూడా రేణూ దేశాయ్ మాట్లాడింది.



## సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

సౌత్‌స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 1ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మాండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో



అంతబడ్జెట్‌తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్నకాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబందించిన అప్డేట్ బయటకు వస్తుంది.

## షాపింగ్ మాల్ ఓపెనింగ్స్‌కి కూడా కమిట్‌మెంట్స్ అడుగుతారు..




సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యలలో కాస్టింగ్ కౌచ్ సమస్య ఒకటి. ఇటీవలి కాలంలో దీని గురించి ఎక్కువగా మనం వింటున్నాం. పలువురు నటీమణులు పలు సందర్భాలలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ వార్తలలో నిలుస్తుంటారు. ఒకప్పుడు లైంగిక వేధింపుల గురించిఎవ్వరు అంతగా మాట్లాడలేదు కాని ఈ మధ్య మాత్రం ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి తాము ఎదుర్కున్న సమస్యలను బయట పెడుతున్నారు.. తాజాగా ఓ హీరోయిన్ ఇండస్ట్రీలో చాలా మంది కమిట్మెంట్స్ అడుగుతారని.. సినిమా ఛాన్స్‌ల కోసమే కాదు షాపింగ్ మాలఓపినింగ్స్ కు కూడా కమిట్మెంట్ అడుగుతారని చెప్పి పెద్ద బాం బ్ పేల్చింది. సునీల్ హీరోగా నటించిన

భీమవరం బుల్లోడు సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఎస్తేర్ నోరోన్హా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ అమ్మడు 2013లోపూరి జగన్నాథ్ తమ్ముడు సాయిరా మ్ శంకర్ హీరోగా నటించిన '1000 అబద్దాలు చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే ఈ మూవీతో ఈ అమ్మడుకు అంత గుర్తింపు రాలేదు. ఆ తరువాత 'భీమవరం బుల్లోడు'సినిమాలో నటించి.. ఓ మాస్తరు విజయాన్ని అందుకుంది. అయితే ఎస్తర్ నోరోన్హా కు అనుకున్న స్థాయిలో

అవకాశాలు అయితే రాలేదు. జయ జానకి నాయక,జులియెట్ లవర్ ఆఫ్ ఇడియట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ సిని మాలు చేసిన ఏచిత్రం కూడామంచి విజయం సాధించలేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులకు బాగా నచ్చేసింది ఈ అమ్మడు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఎస్తేర్ నోరోన్హా మాట్లాడుతూ ..హీరోయిన్ గాఎదగాలంటే చెడ్డ దారిలో వెళ్లి త్వరగా స్టార్ అవ్వొచ్చు.. కానీ అది నాకు ఇష్టం లేదు. మిగతా హీరోయిన్స్ మాదిరిగా నేను కమిట్‌మెంట్స్‌కి ఒప్పుకొని ఉంటే పెద్ద హీరోయిన్ అయ్యే దానిని. షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవానికి కూడా కమిట్మెంట్స్ అడుగుతారు అందుకే నేను వాటికి కూడా దూరంగా ఉంటాను అని ఎస్తేర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## లవ్ స్టోరీలో బాలయ్య..!



మనటాలీవుడ్‌లో మాస్ సినిమాలు తీయాలంటే నందమూరి బాలకృష్ణతర్వాతే ఎవరైనా.కేవలం మాస్ సినిమాలు మాత్రమే కాదు, పౌరాణికం, జానపదం వంటి జానర్స్ కి కేర్ ఆఫ్ అడ్రస్ ఆయన. ఫ్యామిలీ స్టోరీస్ ఇప్పట్లో తియ్యడం లేదు కానీ,పాత రోజుల్లో ఫా మిలీ డ్రామాస్‌తో కూడా భారీ బ్లాక్ బస్టర్ హిట్స్ ని కొట్టిన చరిత్ర ఆయనది. అలా అన్ని జానర్స్ లో మెప్పించిన బాలయ్య లవ్ స్టోరీ జానర్ లో మాత్రం ఇప్పటి వరకు నటించలేదు. అదే విధంగా కామెడీ జానర్ లో కూడా ఆయన ఇది వరకు సినిమాలు చేయలేదు. అసలు బాలయ్య తో ఈజానర్స్ లో సినిమాలు తీయా లనే ఆలోచన ఎవరికీ రాదేమో. ఎందుకంటే ఆయనకీ ఉన్న మాస్ ఇమేజ్ అలాం టిది. అయితే బాలయ్య ఎలాంటి జానర్‌లో అయినా అద్భుతంగా నటించగల డు అని అనేక అందర్భాల్లో రుజువు అయ్యింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215